REGD. NO. M. 3152 వెల 3 అణాలు ESTD. 1930

# జమీన్ రైతు

సంపుటి — 23
సంచిక — 41
★
12—10—51
శుక్రవారం

గౌరవ ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

# విజయవాడ పి. సి. సి. స్టోర్సులో 30 వేల రూపాయల తొర్ర!

మా విజయవాడ విలేకరి

ప్రకాశంగారి హయాంలో ప్రారంభమైన పి. సి. సి. స్టోర్సు వ్యవహారాలు రచ్చ కెక్కాయి. ఇంతవరకూ లోలోన గొణుగుతుంటున్న వారంతా బయటపడ్డారు. దీనితో కొన్నాళ్ళుగా పాతుకొనిపోయిన పాత కథలు కూడా బయట పడ్డాయి.

క్రొత్త డైరక్టర్లను ఎన్నుకోటానికి సర్వ సభ్య సమావేశం జరిపించారు. అధ్యక్షులు ఎన్. వి. రెడ్డిగారు. రెడ్డిగారి వృద్ధాప్యంలో వున్న పెద్ద వర్తకులు నలుగుర్ని డైరక్టర్ల బోర్డులోనికి తీసుకరావాలని అందుకోసం మీటింగు ప్రారంభించడంకూడా ఆలస్యంఅయింది. జిల్లాలో కోపరేటివ్ వుద్యమంలో ఒకపార్టీగా వుంటూ వచ్చిన నల్లూరు పాపయ్యగారు, మద్దాలి జగన్నాథంగారు రెడ్డిగారికి ఉపన్యాసన చెప్పి, తాము ఆక్రమించుకోవాలని ప్రయత్నించారు. అప్రయత్నం పెద్దదని తోచినవెంటనే మినిట్సు పుస్తకంపై సంతకాలు చేస్తూచేస్తూన్న అనుచరవర్గానికి కాస్తహుషారుచెప్పటంతో అపుస్తకం అంతర్ధానమైపోయింది! రెడ్డిగారికిప్రత్యర్థులుఅట. తెలిసిచెంటనే జెల్లాగ్రామాలమీద మళ్లా మిగిలిన వారిచే సంతకాలు చేయించి, మీటింగు వాయిదా పడ్డట్టు ప్రకటించారు. సమక్షంలోనున్న కోపరేటివు వుద్యోగికూడా యిదన్నీ గమనించాడు.

పోతే డిప్యూటీ రిజిస్ట్రారు గజపతిరావు నాయుడుకు మర్నాడు క్రొత్త డైరక్టర్ల లిస్టు ఒకటి అందజేయబడేసరికి ఎక్కడలేని ఆశ్చర్యం కలిగింది ఆయనకు. నల్లూరు సపోర్టున ఉన్న గూర్పు అమాంతంగా డైరక్టర్ల ఎన్నిక జరిగినట్టు, దానిలో ప్రెసిడెంటు ఎన్నిక జరిగినట్టు కూడా సృష్టించారు. దానినే నిజమని నమ్మ

## కొత్తడైరెక్టర్ల ఎన్నిక పేరుతో నడిచే నల్లూరుపార్టీ ఆట అంతరార్థం

మంటారు. పైగా జబర్దస్తీగా స్టోర్సు స్వాధీనంచేసుకున్నారు. మొత్తం యీ వివాదం డిప్యూటీ రిజిస్ట్రారు చేతుల్లోవుంది పరిష్కారానికి. నల్లూరు పక్షంవారు మంత్రి చంద్రమౌళి తమమాట వింటాడనీ తమచర్య సమర్థించుకోగలమంటున్నారు. ఒక్క విషయం ఒప్పుకోవాలి - ఆ చంద్రమౌళి కాకపోయిన యీ చంద్రమౌళిమాత్రం ఆశ్రితపక్షపాతి. అంతమాత్రంచేత యీ వర్గంవారు ఆశ్రితవర్గమౌనో, కాదో తెలుసుకోలేమా కదా?

ఏమయినా అసలు యీ రగడకు వెనుకటి కథ ఒకటివున్నదంటారు. కొన్ని మాసాల క్రిందట నల్లూరు కేశవరావు, అట్లా రత్తయ్య అనే యిద్దరు డైరెక్టర్లు (ఇప్పుడు నల్లూరుపార్టీ) బొంబాయికెళ్లి లక్షా యాభైవేల రూపాయలు (బిల్లులప్రకారం) విలువగలసామాన్లు కొని తెచ్చారని, అందులో 30 వేల రూపాయలు సరుకు మార్కెట్టుధరకంటె ఖరీదులు ఎక్కువగా కనపడుతున్నాయని, ఈ "వ్యాపారం" లో గుట్టు అప్పటి సెక్రెటరీ నరసింహులునాయుడుకు కూడా తెలుసనీ ఇప్పుడు వాటిని డైరెక్టర్లు ఆమోదించక పోవడంవల్ల మొత్తం స్టోర్సు కట్టలసినస్థితిలో పడ్డదని అంటారు. దీనికి మార్గాంతరం డైరక్టర్ల బోర్డు స్వాధీనంచేసుకొని ఆఖరు

—కొరవ 4-వ పేజీలో

# కాంగ్రెస్‌పై అలక!

## చంగల్రాయనాయుడు, బి. వి. సుబ్బారెడ్డిగారల ప్రకటనల అంతర్యం!

ఆంధ్రకాంగ్రెస్ అధ్యక్షుల నిర్ణయంలో దాదాపు అన్ని జిల్లాలలో తగాదాలచ్చినా, చిత్తూరు, కడప, కర్నూలు జిల్లాలమాత్రం బయటపడిపోయాయి.

తన వర్గంవాడైన రాజారెడ్డికి ఎంపిక కావలసినస్థానం ఇవ్వలేదని చంగల్రాయుడు; కడపజిల్లాలో తనకు కాదనిపోటీకి తనకు తెలియని పుల్లారెడ్డి; జి. రామిరెడ్డికి స్థానం కల్పించడం, పెద్దవారిని కొందరిని విస్మరించడం విమర్శించారని కర్నూలు బి. వి. సుబ్బారెడ్డి సెలక్షన్‌బోర్డుమీద విరుచుకపడ్డారు. ఇందులో సెలక్షన్‌బోర్డుమెంబరైన పుల్లారెడ్డి నిర్ణయాల్లో అక్రమం జరిగిందని విమర్శించడం కొంత అలజడిని కలిగించినా, కోటిరెడ్డిని సెలక్టు చేయడాన్ని వ్యతిరేకించే పుల్లారెడ్డిగారివాదం నైతికంగా నిలువలేకపోతుంది. చీలికమున్ముందు అలకలు ఎట్టి పరిణామాలకు దారితీస్తాయో చూడవలసివుంది. అయితే గోపాలరెడ్డిగారి సంచారంలోయివి సర్దుకుపోయే అవకాశం హెచ్చుగా వుంది.

లేకపోతే, చంగల్రాయనాయుడుమీద జిల్లా బోర్డు విశ్వాసరాహిత్య తీర్మానం ప్రతిపాదింపబడ్డా ఆశ్చర్యంలేదని అభిజ్ఞులభ్యూహ.

---

నెల్లూరు శివాలయంలో

# ఘోరహత్య-చోరీ

## ముద్దాయిలు పట్టుబడ్డారు

నెల్లూరు శ్రీ మూలస్థానేశ్వరుని ఆలయంలో 8 తేది రాత్రి 1 గంటపైన. కాపలాదారు వెంపులూరు పెంచలయ్యను హత్యచేసి, దేవాలయంలో కొంతవెండి దోపిడిచేసుకొనిపోయ్యారు.

ఈ దేవాలయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా శ్రీ ఓరుగంటి వెంకటకృష్ణయ్యగారు ఈ 1 తేదినచే చార్జితీసుకున్నారు.

8 తేది రాత్రి మామూలుగా పెంచలయ్య అన్నితలుపులు మూసుకొని పడుకున్నాడు. 1 గంటపైన ఎవ్వరో, ఎవరో దుర్మార్గులు దేవాలయానికి దక్షిణప్రక్క వుండిన ఒకమనిషి పొంతముంచిన పెద్దకొంత రాయిని, ఒకగుడ్డలో కట్టి, అప్పటికి దాదాపు మూసదుంగులదూరాన పడుకొనివుండిన పెంచలయ్యతలపై ఆబాడచేసి, తర్వాత కార్యక్రమం సాగించుకున్నట్టువున్నది. పెంచలయ్య తల చితికి, ముఖం ఆకారమే లేకుండాపోయింది.

అతని హత్యానంతరమేమో దేవాలయం ఆఫీసుగదితీసి, ఇనుపపెట్టె సాధ్యపడనందువల్ల తాళాలు, దేవుని వస్త్రముల బీరువాను తెరచి, గుడ్డలను చెల్లాచెదరుచేశారు. తర్వాత వాహనాల గదితీసి, వండివాహనానికివుండిన వెండితొడుపులను కొంతమాత్రం వలిచితీసుకున్నారు. అమ్మవారు ఆలయంలోమాత్రం ఆమె కాలు ఒకటి, కిరీటము వూడదీసి, రాగిదైనందునఏమో అచ్చటే పెట్టివేసి, వెండిపద్దాణంమాత్రం తీసుకొని వెళ్లారు. దేవాలయంలో యింకేంచే అధికంగా ఏమిపోలేదు.

మరుపుదయం (9 తేది) పోలీసువు రిపోర్టు కాబడి, కేసు రిజిస్టరుచేసుకొని శవం పోస్టుమార్టమునకు పంపబడింది.

ఈ నేరానికి సంబంధించి చంగల్పట్టుజిల్లా ఆరూనువాని కన్నిరెడ్డి అనే అతన్ని, పాండి

—కొరవ 5 వ పేజీలో


# దీపావళి దగ్గరకొచ్చింది!

★ ★ ★ ★

మీరు కనివిని యెరుగని తగ్గింపు ధరలు

మా వద్ద మీకు కావలసిన రకాలు వాయిల్సు, క్రేప్‌జార్జెటు, శిల్కు రకాలు
ఆరణి, బెంగుళూరు, కొళ్లైగాలు, బెనారసు చీరెలు
వగైరాలు అన్నియు దొరకును

## పండుగలకు

నూతన దంపతులకు కావలసిన

అనేక రకముల చీరలు — మిల్లు ధోవతులు — జరిగ ధోవతులు

ఇంకా

మీరు కోరిన రకాల షర్టింగులు — సూటింగులు — సిల్కులు
అన్నియు

మావద్ద వున్నాయి

ఒకసారి దయచేయండి.

## రాయవరపు శంకరయ్య & సన్స్

ట్రంకురోడ్డు — నెల్లూరు.




డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను బలమున్ను ఆరోగ్యము నిచ్చును.


# కమ్యూనిస్టులు దౌర్జన్యాన్ని వీడరు

ప్రభుత్వాలు, శాసనాలు, ఇండియాలోనే కాదు - అన్ని దేశాలలోనూ వుంటాయి. శాసనాధికారం ఆగినప్పుడు ఆ ప్రభుత్వాలు, శాసనోల్లంఘనలను శిక్షిస్తారు. ఇది ప్రజాస్వామ్య రాజ్యాలలో ధర్మం. ఖండశాసనమైతే నంటే కాళీ కొరిపిస్తారు!

ఇండియాలో, ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తున్న కమ్యూనిస్టులకు డిఫెన్సు అనే అత్తగారింటి అరణం!

రష్యాలో గాని, పొరుగునేవున్న కొత్త చైనాలో గాని, యెవరైనా ప్రభుత్వంపై తిరుగుబాటు అనే మాటైనా అనగలరా? బోతలమాట టుంచి?

ప్రభుత్వవిధానం, నచ్చినా, నచ్చకపోయినా, దూడూ బసవన్నలలాగే తల ఊపవల

ఇష్టాగోష్ఠి

*

కోలనార్

సేరం యిక్కడ దేశభక్తి పూరం ... దం మీకేరిగిపోయింది కాని. ... మాన వుంది తెగదు గోపాలయ్యా! అమాయక గ్రామస్థులను, అర్ధరాత్రివేళ అమానుషంగా చిత్రహింస పెట్టడం, చిన్న పాపలను తల్లులయొద్దనుంచి ... చేయటం, వయసువచ్చిన వనితలను పశువులలాగా చెరచటం, పురాణకాలంనాటి రాక్షసులకు సైతం చేతగానిపని నిజంగా మనిషి అత్యాచారాలకు మాత్రమే కాకుండా మానవులకే మాయని చేస్తుంటం...

# గోపాలన్ దేశభక్తి గారడీ

సింహగానం, తిరుగుబాటుకు తల యెత్తి రాక ఆ మహత్తరంలో నే "గోపాలస్మి" అనవలసిందే. అదెట్లాగు తిరుగుచేవక్కడ!

ఇటు తెలంగాణాలోనూ, మరింత ప్రభుత్వ హింసాకాండను రైతులు ఆత్మరక్షణార్థం ప్రతిఘటిస్తున్నారట! ప్రభుత్వ హింసను హింసతో ఎక్కడ యెదుర్కొంటం తప్పగాదని దంటాడు మలబారు గోపాలన్ అనే సోషలిస్టు భారతీయుడు!

అయ్యా! యిలాంటి పనిచేసివంటువారు రష్యాలో వేనవేల లక్షలాది యెక్కించని రైతులను కేలపాల్చింది? మొన్న మొన్ననే కదా ఒక్క కొరియా నగరంలోనే వేలమంది చైనీయులను అక్కడి కమ్యూనిస్టు అధికారులు యమపదుం చేరవేసింది.

అక్కడ మరణశిక్షపొందినవారు కేకలెత్తినా యిలాంటివన్నీ ప్రభుత్వ హింసాకాండకు ప్రతియంటారా?

ప్రజలను వదిలించే కమ్యూనిస్టులనే వారు కూడా లేక, ఎవరికి తోచినదీరుగ వారు హింసాకాండకు దిగారని వప్పుకుంటారు గోపాలన్! ఈ చేస్తున్నదంతా కమ్యూనిస్టులు గాదని స్టాలిన్ సాక్షిగా చెప్పగలరా? యిందరు కమ్యూనిస్టుల కరాళ్ళవంగా తుపాకులు వగైరా ఆయుధాలు పోగుచేయటమేమి? దాచివేసి తప్పించుకోవడమేమి? అవన్నీ యేమైనాయి?

ఆ హింసా ప్రయోగంలో గెలిచి వున్నట్లయితే, మా ప్రభుత్వం అని ముందుకురాదు పొందుచేసుకొని, తీరా అంతా విఫలమై పోయే సరికి, "అది మాపని గాదని" మాటలతో, జరిగిన ఘోరకాండకుగల బాధ్యతనుండి తప్పుకోవాలంటే ఎట్లాగ? ప్రోగుచేసిన, తప్పించిన తుపాకులు, 303 గన్సు, బ్రెన్‌గన్సు, స్టెన్‌గన్సు వగైరా వగైరా అసంఖ్యాక మారణ ఆయుధాలన్నీ ఆఖరు దానితోసహా వప్పజెప్పితేనే చిత్త...

# తిక్క మారిన బ్రిటిష్ తెలివి!

శుద్ధి బయలెరౌతుంది. లోకం గుడ్డిదికాదు; కళ్లు మూసుకొని పాలుత్రాగితే పిల్లికే కాన్పించదు లోకం!

* * *

బ్రిటిష్‌వారు తెలివిగలవారే గాదు తిక్కలవాళ్లుగూడాను!

తెలివితో, రవి అస్తమించని సామ్రాజ్యాన్ని తేలికగా సాధించారు ఒకప్పుడు. ఆ తెలివితోనే, తేలికగా పలితజాతులపై పెత్తనం చెసారు నాళ్ళూ, గస్పీలెడంబా.

తెలివి తక్కువైనా మంచిదేమో గానీ, తెలివి తిక్కదయితే మొదలుకేమోసం! ఇప్పుడు బ్రిటిష్‌వారి తెలివికి తిక్కపట్టుకొని మొదలైంది. అందువల్లనే ఒకటిరెండు ఒక్కటి వను పగ కృంగి తిన్నగా మారుతున్నది వారికల!

తన కొడి, కూసుకపోతే విదార్గిమైన మాటలలోకి తెల్లవారిన్నట్లే తెలియదని, తాను కుంపటి రాజేసి, యింత నిప్పు పెడితేగాని కొడి రింటి పొయ్యకిరింద ప్రిల్లిరీవదని తలపోసిన తెలివి తిక్క మునలమ్మవలెనే బ్రిటిష్‌వారు కూడా తెలివితిక్కతో ఇరుకున పడుతున్నారు.

కారణం యేమిటా (ఆ)కలిమనస్కులు ఒక పనికి అంతా తమ ముఖాల్నే తెల్లవారినట్లు!

పర్షియా ప్రభుత్వంవారు నూనె పరిశ్రమను జాతీయం చేసుకొని, బ్రిటిష్ ఉద్యోగులను తరలనంపారు. పెత్తందారులుగా ఇప్పటిదాక తెల్లవారుకు గూడ లేరా కొంచెపేనా. ఇక్కడా యింకా వుండదన్నేనే పని చేస్తాం, లేకుంటే 'పలాయన్' అని బెదరించారు వీరు. ఈ బెదరింపులకు తాము లొంగేది లేదు. ఉంటే లేదం రాష్ట్ర గుమాస్తాలు, ఉద్యోగులుగా వుండండి లేకుంటే దగాలాగ్ అన్నారు వారు. తెలివంతా తమముఖాననే తెల్లవారిందని అమాయకం అందుకు తెల్లవారిని తరలించారు పర్షియా నుండి నేడు.

పోరూపోరూ తెలివి తిక్క తెల్లవారేదర్ 'రాన్' కుంపటి - కోడి మునలమ్మవలనే, 'మేము పోతున్నాం. యిక పర్షియాకు తెగినంత మంది బిక్ష్మి పి చుక్కా దొరకటం దుర్లభమే, అన్నారు

తెలివితంతా తమ సొత్తనే తిక్క యింకా యిరా తెల్లవారికి వదలేదన్నట్టున్నది.

తెల్లవుండే చీమలు ఆకేకేసుకొనాయి. పిలవకపరంచేరు. అట్లానే నీవు గాకపోతే నీలాట్టి వాళ్లుగాస్తారు. రాకపోతే వున్న వారితోనే పనిచేసుకుంటాం. అంతేగానీ యీ వుదితపూర్తులకు చెరిరేరపీ అని ఖండితంగా చెప్పేసింది పర్షియా. ఫలితం ఒక్క తెల్లవారుకైనా నూనె గనులలోదేరు. నీవు గాకపోతే నీలాట్టిలాంటి వాళ్లొస్తారు రేపో అన్నారో లేక ఆ వ్యవధ్ 400 మంది అరబ్బ్ మాసిగనుల నిపుణులు వెయ్యమంది అమెరికాల ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్నారు.

ఎవరుమాత్రం ఎందుకురారు? కోటి విద్యలు కూటికోరకేగా?

* * *

నేతాజీ-సుభాష్‌చంద్రబోస్ యింకా సజీవుడేనని వారావికాగా వార్తా, లేక ఒక ఫార్వర్డుబ్లాకు నాయకుని ప్రకటనో కన్నా వ్వది. కానీ యీ పూలాటలంలో యెక్కడా నేతాజీ యింతవరకు పల్లటెరచి ఒకపర మైనా పుట్టించలేదు. భారతదేశం సంపూర్ణ స్వతంత్రయైన పిమ్మట, నేతాజీ సజీవుడైవున్నమాట నిజమైతే-నేతాజీ యింకా పరాయిపంచలలో తలదాచుకోవలసినగతి యేమి?

వీరో రాజకీయ కారణంమీదనే ఆయన యిండియా కెరుకల ఉన్నారని రూయ్‌కర్‌జీ అంటున్నారు. ఈమధ్యనే ఒక ఆంధ్ర ఫార్వర్డుబ్లాకు అధినేత గూడ యిన్ని కలకమంతనే నేతాజీ తను కాలాన అర్థసులను బలపరంమని విజ్ఞప్తిచేస్తూ బయలుదేరుతున్నారు.


నేతాజీ బ్రతికివచ్చినా రాకపోయినా, యిటీవల ఆమెరికాలో గాంధీజీని పోలిన వ్యక్తిని యేదో కోర సినిమాలు తీయున్నట్లే, ఫార్వర్డుబ్లాకువారుగూడ ఎక్కడ సినిమాకు పోనుం పోలికవ్యక్తిని తెచ్చి, యిదేనేతాజీ అనిపించి, నేతాజీయే యిండియాకువస్తే, భారతప్రభుత్వం తోసహా అనేక నాహాను పోరతు లిస్తుం.


జీవాంజన్

తలనొప్పి, రొమ్మునొప్పి, ఒళ్లు నొప్పులు, వాతనొప్పులు, కీళ్ళ నొప్పులు, జలుబులు, గొంతురాపు, దగ్గులకు అమోఘమైనది. అన్ని అంగళ్లలో దొరకును.


కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు - మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును - తలను - మెదడును చల్లబరచి - వెంట్రుకల నిగనిగ కట్టిపరచును - శిరోజములను అందమును - కాంతిని కలిగించి ... చుండ్రును ... సౌఖ్య మిచ్చును.

ఓటో దిల్ బహార్ [రిజిష్టర్డు]



ఆకర్షణీయమును ప్రాణము రంజకము ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసుల ఆనందము నొందుడు.

... అసమానద్రవ్యాలని ... కాలములనుండి ... దుర్వాసనలను ... మీ చేతులపై ... చుట్టు ప్రక్కలవారెల్ల ఘుమఘుమ ... వెదజల్లును.

శుద్ధమైన, అత్యుత్తమమైన సబ్బులు.

AGTS:-Anglo-Indian Drug & Chemical Co., BOMBAY.

# నెల్లూరు జిల్లా అభ్యర్థుల నిర్ణయం

## రెండుస్థానాలు ఖాళీ - కౌన్సిలు, దర్శి అభ్యర్థులలో మార్పులు; కందుకూరు కొండయ్యను తీసివేస్తారా?

**ఎలక్షన్ సన్నాహాలు**

★

పరిశీలకుడు

### ఎద్దుల వెంకటరెడ్డి ఎవరు?

ఇటీవల [illegible] తరచు యీమాట విన బడుతూ వున్నది. పబ్లిక్‌కు యిది సరిగా తెలియ జేయడంకూడా అవసరం.

వెంకటస్వామిరెడ్డి తాలూకా జమీన్ రైతు సంఘ కార్యదర్శి అయితే, వెంకటరెడ్డి తాలూకా రైతు కాంగ్రెస్ సెక్రెటరీగా పని చేస్తున్నాడు. కాలేజీలో చదువుతూ గాంధీగారి పిలుపువిని కాలేజిని బహిష్కరించి, వచ్చిన వాడు. సజ్జనుడు, అవసర ప్రవృత్తికి పోయ్యే వాడు కాదు, సామాన్య కుటుంబీకుడు. వెంకటగిరి పడమటిపల్లెల్లో వెంకటస్వామిరెడ్డికి ఎంత పలుకుబడివున్నదో, వెంకటగిరి తూర్పుపల్లెల లోను, మీదుమిక్కిలి సూళ్లూరుపేట తాలూ కాలోను అంతపలుకుబడి, సంబంధం వున్నది. అత్తగారూరు సూళ్లూరుపేట తాలూకా కోట పోలూరు; పుట్టినవూరు వెంకటగిరి డివిజన్ [illegible] గ్రామము. మరొక్క [illegible] నిలవనుఅని చెప్తుకుంటే వెంకటగిరి తూర్పు గ్రామాలవారు, సూళ్లూరుపేటలో కొందరు అతన్ని నిలవమని ప్రార్థనపడితే, విధిలేక నిలిచినవాడేకాని, స్వయిచ్ఛగా బావుకుందామని ముందుకొచ్చిన వాడుగాదు. తక్కినఅభ్యర్థులకు ఒకతాలూకా సంబంధంవుంటే, వెంకటరెడ్డికి రెండు తాలూ కాల సంబంధం వున్నది. కాబట్టే అతన్ని నిల బెట్టవలసి వచ్చింది! మొన్న నెల్లూరులో 15 తేది ఎలక్షన్ కమిటీ విచారణలో [illegible] నారాయణరావు, చీర్ల గురునాథం, [illegible] వెంకటరెడ్డి ఎద్దుల వెంకటరెడ్డి కలసి వలుగు రిలో ఎవర్ని నిలబెట్టినా ఒకటేనని, అందరం కలసి పనిచేస్తామని వాగ్దానమిచ్చి వచ్చారు. వెంకటగిరి తూర్పుపల్లెలవారున్నూ, సూళ్లూరు పేట తాలూకాలో వెంకటనారాయణరెడ్డి, [illegible]రెడ్డి, చంగారెడ్డి యితర పెద్దలున్నూ అతన్ని బలవంతంచేసి, నిలిపి పనిచేయడానికి కంకణంకట్టుకుంటేనే అతను దిగాడు. కావున వెంకటరెడ్డి తక్కినవారికంటే ఏవిషయంలోనూ తీసిపోయినవాడు కాదు. అందువల్ల యితన్ని గూర్చి అనవసర ప్రచారాలకు దిగకుందురు గాక!

అటిగాక అప్లీలులో ఒకటికే ఎవర్ని నిలబెట్ట దలచినను అన్ని ముఖాలుకలసి కాంగ్రెస్‌కు పని చేయవలసినవారేగాని, అన్యధాతలపడానికి వీలులేదు. నారాయణరావు గోవిందరెడ్డిగారలు అప్లీలుచేస్తారని తెలుస్తున్నది. నారాయణరావు గారు నెల్లూరు వాస్తవ్యుడేగాని, యిల్లున్నంత మాత్రంచేత వెంకటగిరివాసి ఎప్పుడూ కాదు. విద్యాభ్యాసంవలన, [illegible] లకు వెంకటగిరికి పోతున్నాడే కాని. అతనికంటే ఎక్కువ బంధం కల్పించడానికి ఏంవకాశమూ లేదు. టక్కోలోతప్ప, రెండు తాలూకాల లోని పల్లెలలో పొత్తుగా పలుకుబడిలేదు, ఎవ్వరూ బలపరచరు. కావున తాను వెంకట గిరి సీటుమీద అప్లీలు చేయడదుచేసి అంత సముచితంగా కనుపించదు.

*  *  *

### రాపూరుస్థానం

రాపూరుస్థానం ఇంతవరకు భూర్తిచేయలే దని, నిల్వలోనే వున్నదని తెలుస్తున్నది బహుశా 14 తేది తీర్మానంగావచ్చు.

*  *  *

### నెల్లూరు హరిజనస్థానం

నెల్లూరు హరిజనస్థానానికి చిన్నయ్యను నియమించారు. చిన్నయ్యను కోవూరులో వేసి, వెంకటేశ్వర్లుకు నెల్లూరు హరిజనస్థానం యిచ్చి వుంటే బాగుండేది. వెంకటేశ్వర్లంటే యీ తాలూకా హరిజనులలో పేరు, విద్యాపాలు, పలుకుబడి వున్నది. చిన్నయ్యకు కోవూరులో పలుకుబడివుండవచ్చు. కాని ఇక్కడ పొత్తుగా పలుకుబడిలేదు, కొద్దిపాటి వ్యతిరేకతకూడా వున్నది. అటిగాక కమ్యూనిస్టు హరిజన్ పోటీ కూడా యిక్కడ వుంటుందని తెలుస్తున్నది.

*  *  *

పార్టీలను ఒకవోటుకూర్చి పార్టీలు రాజీపరచ డము అవసరమేగాని కొండయ్య నియామకం మార్చడంమాత్రం ధర్మంగాదు. పైగా బల్ప తగులుతుందికూడా.

*  *  *

### కనిగిరి

లక్ష్మీరెడ్డి నియామకంలో మార్పులేదు. లక్ష్మీరెడ్డిఅయితే కమ్యూనిస్టులు పోటీచేయరు అన్నమాటకూడా ఎగిరిపోయింది. కమ్యూని స్టులు పోటీచేస్తారటకూడా! కాని, ఏ. సి. సుబ్బారెడ్డిగారు దీర్ఘాలోచన చేయలేదేమో! వ్యక్తిగతంగా చదువుకున్నవాడు, మంచివాడు అనే అభిమానం మాకూవున్నదిగాని, పల్లెలలో పలుకుబడివున్నదా అనేది మా అనుమానం. సరే, ఏమైనా కాని! అయితే జవహర్లాల్ చెప్పిన క్వాలిఫికేషన్సు వీరియందున్న వేమో!

—కొరకు 4 పేజీలో

## క్షణ క్షణానికి అభిప్రాయాలు మార్చుకొంటున్న ఒక అభ్యర్థి!

### ఆత్మకూరు

ఆత్మకూరు స్థానానికి రాఘవయ్యగారిని నియమించారుగాని, ఆయన యిష్టపడడంలేదు అప్లీలు [illegible] 10 తే. ఎన్నికైప మలోధిలీకి [illegible].

[illegible] రామరెడ్డిగారిని కోవూరు స్థానానికి [illegible] రాఘవయ్యగారికి యిస్తే బాగుంటుందా అనేది కమిటీవారు ఆలోచించలేదు.

*  *  *

### కోవూరు

కోవూరు ఖాళీ [illegible] కమ్యూనిస్టులు బసవారెడ్డి [illegible] పెడతారట. బొమ్మా శేషురెడ్డిగారిని కోవూరు స్థానానికి పెట్టడ గాని, [illegible] సన్నపురెడ్డి చంద్రశేఖర రెడ్డిగారిని పిలిచి ఒప్పించి నిలపడంగాని; [illegible] వెంకటకృష్ణారెడ్డిగారికి అవకాశమివ్వడం గాని, [illegible] సుబ్బరామరెడ్డిగారిని నియమిం చడంగాని బాగుంటుందేమో. ఆలోచించ దగినవిషయాలు ఇంకా మేనకూరు గోపాల రెడ్డిని పెట్టడం సలహా అనేదికూడా ముఖ్యం. చదువుకున్నవాడు, యువకుడు, కాంగ్రెస్ అభిమాని, పనిచేయడానికి కావలసినంత అవ కాశమున్నది.

*  *  *

### కావలి

కావలిస్థానానికి రేబాల దశరథరామరెడ్డి గారిని నియమించారట. వీరికి బత్తెన రామ కృష్ణారెడ్డిగారి పోటీ వుంటుందేమో. కాని ఆశేయా లాభించదులెండి!

కందుకూరు [illegible] యాసమూర్తి చెంచురామా[illegible] స్థానం యిస్తారని అంటున్నారు [illegible] ఏమంత అంగీకరించదగిందిగాదు. ఒకదఫా వీరు [illegible]. ప్రకటించి, తిరుగా మార్చడమంటే అది బలహీనతను [illegible]. రెండు


నెల్లూరు [illegible]

O.S. 348 of 15 and

రేబాల వెంకటరామశేఖరరావు [illegible]

... —[illegible]

రేబాల అలివేలమ్మ —ప్రతివాది.

[illegible]

279 [illegible] 19-10-51

[illegible] నెల్లూరు జిల్లాకోర్టువద్ద [illegible]

[illegible] 4000-0-0. —[illegible]

[illegible]



పరిణామ శూలలకు

Gastric Deuodenal Ulcers

నివారణౌషధము



ఈ వ్యాధి ఆహారము తీసుకొను నప్పుడు తీర్చబడును. [illegible] ఎన్ని సంవత్సరముల నుంచి యుండినను ఎంత పోదా [illegible] చి యుండినను - ఏవయస్సులో యుండినను గ్యారంటీగా 100/-కి మూడు కేసులు రాగులే యుండును. 15 రోజులకు సరిపడు ఔషధం 20-0-0 లు.

ఆరోగ్య కేంద్రమునకు రాసుచేసి యున్నాము.

పి. సుబ్రహ్మణ్యం – లక్ష్మీపురం [illegible]

(పరిణామశూలలకు [illegible])






J G. & C

NELLORE.



భిషగ్వర పండిత గండికోట దూర్వాస శాస్త్రి A.M.A.C. గారి

సుకుమార రసాయనం

C. D. L. 520.

మలబద్ధమును రూపుమాపి సుఖవిరేచనము చేయును.

వికారముండదు — పథ్యములేదు

బాల వృద్ధులు – గర్భిణీస్త్రీలుకూడా వాడవచ్చును.

శాంపిల్‌ప్యాకెట్టు 1-కి 0-2-6, డజనుపెట్టె రు. 1-8-0

8 [illegible] 1-కి 1-4-0, [illegible]

## మాగాణిభూమి విక్రయం

★

కోవూరు తా॥ వావిళ్ళ గ్రామంలో పోలేరమ్మ పడి అనే పట్టికలో సర్వే నెం 609 నెంలో, ఉత్తరపుభాగంలో ఎ 1-26 సెంట్లు గల భూమిని యకరా 1-కి రెండువేల రూపాయలు చొప్పున ఏ బకాయిలేకుండా కచ్చితమైన విక్రయించుచున్నాను. నా పార్టీ అనుభవం కలిగిన వివరములు మా వకీలు గారగు మల్లవరపు సీతాపతిరావు, అడ్వొకేటు - స్టోన్‌హౌస్‌పేట నెల్లూరు ఆఫీసులో తెలుసుకోవచ్చును. విక్రయపత్రం రిజిష్ట్రేషన్లలో కొనుగోలుదారు ఖర్చు భరించవలెను. విక్రయించినట్లు నా గాదే భూమిని స్వాధీనం చేయబడును. కొనుగోలు చేయదలచినవారు మా వకీలుగారికి తెలుపవచ్చును. యీ నెల 21 తేది లోపల విక్రయము పూర్తికావలెను.

స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు. } షేక్ అబ్దుల్ ఖాదర్, భూకామందు. 11-10-51.

---

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో.

E. P. No. 333 of 1951

Kanigiri O. S. No. 746 of 1944

చేకూరు వెంకయ్యనాయుడు —వాది.

సోంపల్లె నర్సయ్య ... —ప్రతివాది.

యిందుమూలముగా యావన్మందికి ప్రజలకు తెలియజేయుడమేమనగా:- నెల్లూరు జిల్లాకోర్టు ఆవరణములో ప్రతివాది తా॥ స్థిరాస్థి పెద్ద అన్నలూరు గ్రామంనకు చెందియున్నది. సదరు ఆస్థి 22-10-1951 తేది సా॥ 4 గం॥కు వేలం వేయుదురు. కాన యిందువల్ల యావన్మందికి తెలియజేయడమైనది.

ఆస్తివివరము:- నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్టు యిలాకా ఆత్మకూరు సబురిజిస్ట్రేషన్‌లో చేరిన పెద్దఅన్నలూరు గ్రామములో సోంపల్లె నర్సయ్యకు హక్కు- అనుభవముగల కొరుమాగాణి ఆయుటములు:-

(1) నె 82 దు పట్టాదాఖలా సర్వే నె 93/1 విస్తీర్ణం యె 1-15 ట్లు శిస్తు రు 7-8-0 లు గల భూమిలో సగం ఉత్తరపుతట్టు యె 0-57½ సెంట్లకు హద్దులు:- [తూ - ద] బోడెపూడి పేరయ్యనాయుడు భూమి [ప - ఉ] పంట కాల్వ. మమారు క్రియం రు 200/- లు (2) నె 75 దు పట్టాదాఖలా సర్వే నె 115 దు విస్తీర్ణము యె 3-67 ట్లకు శిస్తు రు 19-10-0 లు గల భూమిలో పడమరతట్టు యె 1-30 ట్లకు హద్దులు:- [తూ] సోంపల్లె కొండపనాయుడు [ద] నెల్లూరు వెంకటసుబ్బారెడ్డిగారి గ్రామభూమి [ప] బోడెపూడి పెద్దమ్మభూమి [ఉ] సోంపల్లె కొండపనాయుడుభూమి. మమారు క్రయం రు 300/- లు (3) నె 183 దు పట్టా దాఖలా సర్వే నె 97/1 దు విస్తీర్ణం యె 1-47 ట్లు శిస్తు రు 9-9-0 లు గల భూమికి హద్దులు:- [తూ] గుడిపూడి రామయ్యభూమి [ద] కాటిగుంట కొండపనాయుడు భూమి [ప] సోంపల్లె రామయ్యభూమి [ఉ] పంటకాల్వ. మమారు క్రియం రు 300/- లు.

—ఆర్. వి. కృష్ణమూర్తి-వాదిఅడ్వొకేటు.

---


## కుష్టు — బొల్లి

ఎగ్జిమా మేహపుపుండ్లు — సెగ — సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స.

వ్యాధులను ఉచితం.

బి. వి. రెడ్డి & కో., [రిజిష్టర్డు]

"ఆయుర్వేదాశ్రమము"

కోవూరు :: నెల్లూరుజిల్లా.


---

## పెళ్ళికట్నం రూ 40 లు

ముత్తుకూరు శ్రీ కాకుటూరు రామిరెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి సుగుణమ్మను, నెల్లూరు కేతిరెడ్డి వెంకటరెడ్డిగారి కుమారుడు శ్రీ రాధాకృష్ణారెడ్డిగారికి 10-10-51 తేదిని నెల్లూరులో జరిగిన వివాహ సందర్భంలో రామిరెడ్డిగారు రూ 15 లు.

నెల్లూరు శ్రీ దువ్వూరు మస్తాన్ రెడ్డిగారి కుమార్తె సౌభాగ్యవతి సులోచనను, కోవూరు తాలూకా బసవాయపాలెం శ్రీ దువ్వూరు సుబ్బరామిరెడ్డిగారి కుమారుడు చెంచురెడ్డిగారికి 10 తేది వివాహం జరిగిన సందర్భంలో మస్తాను రెడ్డిగారు రూ 25 లు.

జమీన్‌రైతుకు విరాళంగా యిచ్చి సాయ పడినందుకు కృతజ్ఞులము. వధూవరులకు మా మంగళాశీర్వాదములు.

—నెల్లూరు వెంకటాద్రినాయుడు పత్రికాధిపతి

---


# జమీన్‌రైతు

12—10—1951 :: శుక్రవారము

శ్రీ ఖర, ఆశ్వయుజ శుద్ధ ద్వాదశి


## కాంగ్రెస్ అభ్యర్థులు

ఆంధ్రదేశంలో దాదాపు కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం జరిగిపోయినట్లే మనం భావించవచ్చు.

కాని నిర్ణయాలుమాత్రం చాలా అసంతృప్తికరంగా వున్నాయని చెప్పవలసివచ్చినందుకు చాల విచారముగావున్నది.

నిర్ణయాలు స్వేచ్ఛగా జరగలేదు. జరుగుటకు అవకాశంకూడా లేకుండాపోయింది. జిల్లా నాయకుల పలుకుబడి నిర్ణయసంఘంపై వున్నందువల్ల, ఆ సలు నిర్ణయసంఘసభ్యులే ఒక గ్రూపుకు సంబంధించివుండడం, అందులోవారుకూడా దరఖాస్తుదారులుగావడం - సీటన్నిటిమూలంగా సెలక్షన్లు సంతృప్తికరముగా జరగకతప్పలేదు.

నిర్ణయాలు నిష్పక్షికంగా జరగాలంటే, జిల్లా నాయకులుగాని, మరెవరైనాగాని, తమ తమ అభిప్రాయాలను, సాధక బాధకాలను సెలక్షన్ కమిటీకి సమగ్రంగా నివేదించుకొని నిర్ణయ స్వాతంత్ర్యం వారికొదిలి, వారినిర్ణయానుసారం నడుచుకుంటే న్యాయం జరగడానికి వీలుంటుంది. అట్లాగాక నా అభిప్రాయమే మీ నిర్ణయంకావాలె, లేకుంటే నేను సహాయనిరాకరణచేస్తాను, సత్యాగ్రహం సాగిస్తాను అని బెదరించే సందర్భంలో న్యాయం నూటికి ఒక వంతు జరగడానికైనా ఆస్కారముంటుందా? ఇది తన వాదనకు కట్టుబడకుంటే జడ్జీమీద ఆగ్రహించి బార్‌నుండి హైకోర్టుకు పోతానని బెదరించే లాయర్ చందంగాలేదా!

నిర్ణయాలు న్యాయంగా జరగకుండుటకు మరొక ముఖ్యకారణంకూడావున్నది. నిర్ణయాలుచేసే వ్యక్తులు సెలక్షన్లలో ఎలాటి సంబంధమూ, ఫలాపేక్షలేనివారైతే బాగుంటుంది. కానివారు కూడా ఆయాజిల్లాలలో ముఖ్య నాయకులుగావడం, తాముకూడా అభ్యర్థులుగావడం వల్ల న్యాయం తప్పినడుచుటకు ఆస్కారం కలిగింది. అలా గాకుండా వున్నప్పుడు అన్యాయానికి తావుండేదిగాదు. ఈ విషయంలో మననాయకులు చేసిన పొరపాటిదే యిది.

జమీన్‌రైతు ఓటింగు పద్ధతిమీద నిర్ణయాలు జరిగివుంటే బావుండేదని భావిస్తున్నాం. ఇందులో అభ్యర్థిత సంఖ్యాధిక్యత మధ్య తరగతి, అంతకంటే తక్కువ స్థితిలో వుండేవారుగా వుంటున్నారు. అంటే రేపు అభ్యర్థుల ఎన్నికంతా వారి చేతిలోనివుంది. అలాంటప్పుడు కాంగ్రెస్ నిర్ణయించే అభ్యర్థులు మధ్యతరగతి, పాటక జనం ప్రతినిధులే, కనీసం వారి కష్టసుఖాలు తెలిసిన వ్యక్తులైతే ఎంతో సమంజసంగా, న్యాయంగా వుండేది. కాని నేడు జరిపిన నిర్ణయాలు గమనిస్తే అక్కడక్కడ కొందరు తప్ప, ఎక్కువ మందికి స్థానం దొరకలేదని తేలుతుంది. ప్రస్తుతం అమలులో వున్న శాసనసభలో జమీందారీ గద్దలాంటివారిలోగూడా సాధారణంగా ప్రవర్తించరాయంటే, రైతుకూలీ సమస్యలు ఎన్నో పరిష్కరించవలసిన భావికాలంలో ఈ సభ్యులతో రాబోవు శాసనసభలు ఎటువంటివి వుపకరించగలవనే అనుమానం కలగడం సహజం. అందువల్ల అన్నిజిల్లాలోనైనా కొంతకు కొంత మధ్యతరగతికి అందుబాటులో వుండే వ్యక్తులకు అవకాశమివ్వడం అవసరమని మా అభిప్రాయం.

వ్యక్తులెవరైనా కాంగ్రెస్ ఆదేశానుసారం నడవాలికదా అంటారు. కాని శత్రుపక్షంలో అధికసంఖ్యాకులు అభివృద్ధి నిరోధకులయినప్పుడు కాంగ్రెస్ ఆదేశాలు అమలుజరగడం సాధ్యపడుతుందా? కాంగ్రెస్‌లోనే వున్న వెంకటగిరిరాజాకు, ఆచార్య రంగాకు భేదం వుండదా? రంగాగారు ప్రధాని అయ్యేందుకు, వెంకటగిరిరాజా గద్దె యెక్కేదానికి తేడా వుండదా? బెజవాడ గాంధీనగరానికి రావడానికి, ఏ. సి. సుబ్బారెడ్డి వుండడానికి భేదం లేదా? కృష్ణా జిల్లాలో ఒకేస్థానంలోవున్నా ఆదుమిల్లి దృక్పథానికి, కానాల దృక్పథానికి తేడా లేదా? ఇట్లాకే ప్రతిచోటాగూడా. ఈ తేడా అంత ఇంతగాదు. వాస్తవానికి రంగా వుంటుంది! అందువల్ల వ్యక్తులనుబట్టి సంస్థ రాణించడంగాని, ప్రజాభిమానము పొందడంగాని జరుగుతుంది. ఈ దృక్పథంతో చూస్తే కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయంలో తప్పు దారి తొక్కారనే చెప్పవలసివుంది.

ఓటర్లలో, జనసంఖ్యలో దాదాపు సగంమంది మహిళలున్నారు. పండిట్ నెహ్రూ జిల్లాలో ఒక్కమహిళనైనా ఎన్నికగావించాలని పదే పదే సూచిస్తున్నారు. కాని ఆంధ్రదేశంలో ఆరుమంది స్త్రీలకుమాత్రమే అవకాశం కల్పించడం న్యాయంగాలేదు. కనీసం జిల్లాకొక్కరినైనా పెట్టివుండవలసింది.

ఇదీగాక నిర్ణయాలలో వర్గదృష్టిగాక, కులతత్వం ప్రబలినట్లు గోచరిస్తుంది. వర్గ వైరుధ్యం పెంపొందింపబడిన యీరోజుల్లో కులాల నివృత్తిని పాటించడం కేవలం సంకుచితం. ఇది దేశ పురోభివృద్ధికి ప్రబల ప్రతిబంధకం కాగలదు.

అభ్యర్థుల నిర్ణయాలలో జరిగిన కొన్ని లోపాలు మాత్రమే వుదహరించాం. కాని, ప్రస్తుతం దేశ వ్యాప్తిగావుండి, అధికారాన్ని చేబట్టి ఎలాటి క్లిష్టపరిస్థితులనైనా అధిగమించగల శక్తి సంపన్నమైన రాజకీయ సంస్థ కాంగ్రెస్‌తప్ప మరొకటిలేదు. అధికారాన్ని చేపట్టిన గత నాలుగు సంవత్సరాలలో ఆశించినంత చేయలేకపోయినా, కొంతకు కొంత వాగ్దానాలను చెల్లించి చెప్పినంత పూర్తిగా చేయలేకపోవడానికి, దేశాన్ని కల్లోలపరచిన దేశ విభజన, కాందిశీక సమస్య, మత కలహాలలాంటి అంతఃభిదాలు, ఆహారసమస్య, కాశ్మీర్ వగైరా ఆందోళనకరసమస్యలను ఎదుర్కొనవలసిన ప్రభుత్వాన్ని, చూస్తూ చూస్తూ నిందించడం భావ్యంగావుంటుందా? అందువల్ల వివిధపార్టీలుగావించే దుష్ప్రచారానికి, వ్యామోహానికి లోబడక ప్రజలు ఆలోచించి తేటతెల్లమవుతున్నప్పుడు కాంగ్రెస్‌ను బలపరచడం ధర్మమని, న్యాయమని మా విశ్వాసం.

కాంగ్రెస్ నాయకులుకూడా, యికనైనా బాగా కాకుండా, కాంగ్రెస్ ఆదేశాలను అమలు పరచుటకు, ప్రభుత్వంలో జరుగు మంచిచెడ్డలను గమనిస్తూ లోపాలను అదుపులోపెట్టి సాధారణ ప్రజల అభిమానాన్ని పొందుట ప్రభుత్వ విధానానికి తోడ్పడేవిధంగా ఒక ప్రత్యేక కమిటీని నియమించడం అవసరమని, లేనిఎడల రక్షణ కాంగ్రెస్ ప్రజల అండ్రి పోనివ్వక పూర్తిగా గురికావలసి వస్తుందని మా హెచ్చరిక.

---

## ఎలక్షన్ సన్నాహాలు

(3-వ పేజీ కొరవ)

దర్శి

ఇక దర్శి విషయం:- వెంకటగిరిరాజా నియామక ప్రసక్తి చెలరేగిందని, కోటిరెడ్డికే అవకాశమిస్తారని అంటున్నారు. కోటిరెడ్డి యువకుడు, బాలుడు, కొత్తగా రాజకీయరంగంలోకి వస్తున్నాడు. అతనికి అన్నిలందర్నీకుండా నిజాయితీగా ప్రతిఘటించేట్టు పట్టుపట్టలవారు ప్రతిపక్ష నాయకుడు వాడగిన చిహ్నాలు కనుపిస్తున్నవి అతనిలో.

* * *

### ఉత్తర పార్లమెంటు

ఉత్తర పార్లమెంటుకు ఏకగ్రీవంగా దర రామిరెడ్డిగారి నియామకం జరిగిపోయింది. కాని ఆయన నిలబడని అంటున్నారనే వదంతు ఉండడం. ఇంకా జస్టిస్ పక్షంవారి వాసనలు వదలకుండా వుండడం దురదృష్టం. 10 తేది సంజీవశెట్టిగారి వైశ్యహాస్టల్లో జస్టిస్‌పార్టీ వారి క్లబ్బు సమావేశమునకు తాను హాజరుగావడం, జరిగిందట. ఏమిటీ పరస్పరవిరుద్ధ ప్రసక్తులు! ఉత్తరపార్లమెంటుకు పోటీకేసేదిమాత్రం నిజం. అయితే ఒక ప్రకటన యివ్వడంమాత్రం అవసరం.

* * *

### కౌన్సిల్ స్థానం

చిత్తూరు నెల్లూరు లోకల్‌బోర్డుల కౌన్సిల్ స్థానం ముందు కనకమ్మగారికిచ్చి తర్వాత మార్చి అపవాదానికి గురియైన ఎలెక్టరు బోగస్ ఓటర్ల రిపోర్టు యిచ్చిన ఆబాధకసంకరణాలయ సుంకు చంగన్నకు యిచ్చారట. కారణా లేమిటో ఎవరికెరుక!

* * *

### ప్రచార ప్రారంభం

విజయదశమి శుభసమయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలక్షన్ ప్రచారానికి నాంది ప్రస్తావనగావించాడు. కొంతమందిని ఢిల్లీపంపి శిక్షణ యిప్పిస్తే బాగుంటుందని మా సలహా!

* * *

కచ్చేరానికి అన్ని స్థానాలు భర్తీఅవుతవి. ఆతర్వాత పూర్తిగా ఎలక్షన్ వాతావరణంలో మునిగిపోవలసివుంటుంది.

---

## నల్లూరుపార్టీ అంతరార్థం

[ మొదటిపేజీ కొరవ ]

ఆమోదింపజేయుచ చేసినదుకున్నారు. అందు కేవలము యీ ప్రయత్నమంతా!

ఈ పరిస్థితుల్లో మద్రాసు ప్రభుత్వం రక్షణ పర్యటించుకొని, ఒక కోఆపరేటివు ఆఫీసునుపంపి వున్న వస్తువులను సరైన ధరకుఅమ్మింపజేయుటకు సొమ్మును ఆ డైరెక్టర్లనుండి రాబట్టే ప్రయత్నం చేయదలచితే, యీ వివాదకారణంగా స్టోర్సు ప్రజలను బాధిస్తున్న నీచ కుంటుపడకుండా చేయవల్సిన బాధ్యతను స్వీకరించాలి అని ప్రజలలో ఆందోళన బయలుదేరింది.

# నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

## కలెక్టరు

కలెక్టరు జాగన్నగారు 8 తేది చార్జి యిచ్చి వారు, 12 తేది ప్రయాణం.

రాయలసీమ అభివృద్ధి ఆఫీసర్ జాగన్న గారికి, మైకా వెల్ ఫేర్ వారి తలిదేదు మకాం, రామిరెడ్డిగారి పార్క్ యిండియా మైకా అసోసియేషన్, వెంగన్న గారి కిరణాలయం, మల్లికార్జునరావుగారి కలెక్టరేటు, అన్నపూర్ణమ్మ గారి హరిజన గరల్సుహాస్టలు, మేరీరాణిగారి గిల్డుసర్వీసు, వి. యస్. దత్తుగారి వెలగపూడి గృహము టీపార్టీలిచ్చి వీడ్కోలు మహోత్సవాలు జరిపినవి. కలెక్టరు జాగన్నగారు ఆయా సంఘాలపట్ల జూపిన ఉపకారబుద్ధే యీ ఆదరాభిమానాలకు కారణంగావుంటుంది. ఇటీటీపార్టీ అధ్యాయ సమాప్తః–

ఇక దుర్గణాధ్యాయ(?) ప్రారంభః–

ఇక మీరిమీదనున్నా, సంధాన కర్త డబ్బేదార్ మీదనున్నావున్న అపవాదాలనుగూర్చి విచారణ జరుగవలసియున్నది. జిల్లా కాంగ్రెసు సంఘంవారు వేసిన లంచాలకమిటీ యీ పనికి పూనుకొని తగినచర్య జరుపుదురుగాక–కమిటీ వారు నిష్పక్షికంగా ప్రవర్తిస్తురుగాక. ఉదయగిరి తహశీల్ దారుగా ప్రఖ్యాతిగన్న అనుమాలీ సాహెబ్ ప్రభృతుల విషయంగూడా విచారణ జరుపవలసి కమిటీవారు మరువరాదు.

కొత్త కలెక్టరుగారికొక మనవి:– ఆహార సమస్య చాలా గడ్డుగావున్నది. జిల్లాలో ధాన్యమంతా వెంగుపతి(?) అయిపోయినది. అసలు యిక్కడున్న జనసంఖ్య గాక లక్షలాది ప్రజ దక్షిణాదినుండి వలస వచ్చియున్నది. వీరందరిని పోషించవల్లగూడా డెల్టా ప్రాంతం దెబ్బతింటుంది. అదీగాక చిత్తకార్తెవచ్చిగూడా డెల్టాలో యింకా సాగుకావలసిన భూమి నీళ్ళలోవున్నది. సాగుఅయిన పైరుకు నీళ్ళు లేవు. టవునులో లక్ష జనాభావుంది. బియ్యము చాలిన గింజలులేవు. రేషన్ షాపులలో నికరంగా గింజలుయిస్తారనే నమ్మకం పోయింది. బ్లాకులో శేరు 1-కి 0–15–0 ధర. డెల్టా సంగతే యిట్లావుంటే, యిక మెట్ట సంగతి చెప్పేది యేమివున్నది? కావున ముందు ఆహార సమస్యమీద శ్రద్ధవహించి బైటనుండైనా ధాన్యం తెప్పించి ఉపద్రవం రాకుండా చూడండి. తక్కినవి వచ్చేవారం.

## దుకాణాలు మూయవద్దు

దీపావళి పండుగకు ప్రజల సౌకర్యార్థం, దుకాణాలు బజారాలకు వారపు శెలవులు–రాత్రి 10 గం॥ కు మూయవలెననే నిబంధన, యీనెల 15 తేదినుండి 30 తేదివరకు సడలించినట్లు లేబరు కమీషనర్ వారు ఉత్తర్వు జేసిరి.

## వైశ్యాభ్యుదయ సంఘం

జిల్లాకాంగ్రెస్ సంఘ కార్యవర్గసభ్యులు పసుమర్తి సుబ్రహ్మణ్యంగారిచే నడపబడు వైశ్యాభ్యుదయసంఘం, కాంగ్రెసుకు వ్యతిరేక ప్రచారం జరపడం సవ్యంగావున్నదా?

## శ్రీ గోపాలరెడ్డిగారు

శ్రీ గోపాలరెడ్డిగారు 9, 10, 11, 12, 13 తేదీలలో తాడిపత్రి, అనంతపూరు, నంద్యాల, బెజవాడ, రాజమండ్రి, అమలాపురం, నిడదవోలు చూచుకొని, 14 రాత్రి మెయిల్‌కు నెల్లూరుకు విచ్చేసి, 15 తేది మద్రాసుకు పోయెదరు.

## తపాలా సంచుల్లో బియ్యం

10 తేది సీలువేసిన తపాలా సంచుల్లో ఎక్స్‌ప్రెస్‌లోని ఆర్.యం.యస్. వ్యాన్‌లో ఎక్కి మద్రాసుకు ప్రయాణం చేయబోతుండిన రెండు సంచులను పోలీసు పట్టుకున్నది. ఈ బియ్యం ఎక్కడదైందీ? ఈవిధంగా ఎంతకాలాన్నుండి జరుగుచుండేదీ? దీనికి సంబంధించిన వ్యక్తులవివరం తిర్వాత.

ఏమైనా బాధ్యతగలిగిన వ్యక్తులు యిలాటి నీచపు పనులకు దిగడం న్యాయం కాదండీ!

## మద్రాసు మైకాఅసోసేషన్

మద్రాసు మైకా అసోసియేషన్ వార్షికోత్సవం, 6 తేది శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతన గూడూరులో జరిగింది. మద్రాసు ప్రభుత్వ పారిశ్రామిక కార్యదర్శి శ్రీ యం. టి. రాజు ఐ. సి. యస్. గారు ప్రారంభోత్సవం జరిపిరి. సమావేశానంతరం అల్పాహారవిందు జరిగింది.

## బ్లాక్ మార్కెట్

బ్లాకు :- తంతి చీలల డీలర్లు మాకద్దలేవు(?) పొమ్మంటున్నారు.

బ్లాకులో అమ్ముతున్నాడని చిన్న వెంకట సుబ్బయ్యను పట్టుకున్నారు.

సవరణ:– గతవారం "ప్రతాప" శీర్షిక క్రింద పొరపాటులుడినవి. ఈ క్రింది విధంగా చదువుకోవలెను.

"ఆకారం నస్సైనా–
అక్షర పుష్టిగావున్నది" –సుల్తాన్

---

## టవున్ చోరీలు

ఇంపీరియల్ బ్యాంకి చోరీ: నెల్లూరు ఇంపీరియల్ బ్యాంకిలో గతనెల 29 తేది జరిగిన 7700 రు॥ చోరీ విషయం గత పర్యాయం నివేదించబడింది. ఇదేమాదిరి ఈనెల తే 5 ది నంద్యాల ఇంపీరియల్ బ్యాంకిలో పదురూపాయల నోట్లు క్రిందవేసి దానిమీదకు బుద్ధి మరలించి రు 8000 లు అపహరించబడినవి. ఇవి రెండు ఒకేమాదిరి చోరీలుగా కనపడుచున్నవి.

ఇట్లే 1949 సంవత్సరంలోగూడా నెల్లూరులో రెండు చోరీలు జరిగినవి. 1949 జనవరి ఫిబ్రవరిలో ఉళ్లపాలెం వ్యక్తొకరు బజారు గ్రామాలు తిరిగి నగలమ్ముకొనుటకు నెల్లూరులో రు 2000 లకు నగలు కొనుక్కొని పట్టపగలు మధ్యాహ్నంటప్పుడు శిఖరంవారి వీధిలో పోతుండగా వెనకప్రక్క ఒకరువచ్చి చొక్కాకు వెనకపక్క పెంటపూయడం, పూసినవాడే చొక్కాకు పెంటయుందని చెప్పి పక్కన కాలాయిదగ్గరపోయి కడుక్కోమనడం, అతను కాలాయిదగ్గరకు వెళ్ళి నగల మూట పక్కనపెట్టి కడుక్కొనుచుండగా ఆ మోసగాడు మధ్యలోదూరి నీర్లు కాస్త గలకవని(?) అడ్డుపడడం ఆ నగలమూట మరొక వ్యక్తి అపహరించి వెళ్లడం జరిగింది.

1949 సెప్టెంబరులో నెల్లూరు ఇంపీరియల్ బ్యాంకిలో ఒకరు డబ్బు కట్టుటకు వచ్చియుండగా అతనిని మోసం చేయదలచి అతనిదగ్గరకు వెళ్లి అతనికి తెలియకుండా రూపాయలు కొన్ని క్రింద పడవేయడం, డబ్బున్న వ్యక్తి ఆ రూపాయలు ఏరుకొనేలోపల రు 1500 లు కొట్టివేయడం జరిగింది. ఇట్టి మోసమే అప్పుడు విలాసపూరులో జరిగినప్పుడు ఆ గ్యాంగిని అక్కడ అరెస్టు చేసారు. నెల్లూర్లో మోసం చేసిన వాళ్లు వారేనని గుర్తించబడింది. కాని సాక్ష్యం చాలక తప్పించుకున్నారు.

సుమారు మాసం రోజుల క్రితం, అడ్వొకేటు మండి విశ్వనాథంగారి క్లర్కుయింటు రాపూరు తాలూకా గ్రైం ఇమ్మారెడ్డిగారు యిదేవిధంగా రు 390/- లు పోగొట్టుకున్నాడట. ఆమోద్యం(?) ప్రయోగించి ఇలా చోరీలు చేయడం పాలగోట(?) ప్రాంతంలో తరచు జరుగుతున్నాయట.

1919 వార్డ్ కాంగ్రెస్‌లోగూడ అట్లగడ్డ వర్తకులు యిలాంటి చోరీలోనే బంగారం పోగొట్టుకున్నారు. ఇది దొంగతనాలలో ఒక క్రొత్త టెక్నిక్! జాగ్రత్త!!

మద్రాసు [illegible] గొల్లపుప్పం, తిరువళ్లూరు గ్రామాల్లో కేపమారీల ముఠా ఒకటున్నదని వార్త. తేకమువకటిమీద(?) తిరిగి ఈలాటి మోసం చేస్తున్నారని తెలుస్తున్నది. ప్రజలు జాగ్రత్తగా నుండుదురుగాక!

పాఠకులకు

ఈవారంలో రెండురోజులు ఆఫీసుకు సెలవు లయినందువలన 8 పేజీలు మాత్రం వెలువరిస్తున్నాము. వచ్చే వారంనుండి మామూలుగా వెలువడును. —సం. జ. రై.

## చిల్లర దొంగతనాలు

3 తేది రాత్రి పాత్ స్టేషన్ ప్రక్క ఉప్పల రాఘవశర్మగారి క్రొత్త ఇంటిలో 900 రూపాయల సొత్తులు చోరీజరిగింది. ఇందులో ఎక్కువ భాగం వెండిసామానులట.

కస్తూరిదేవి నగరలో కాశిభేలరామారావుగారి ఇంటిప్రాంతంలో తే 4ది ఉదయం 10 గంటలప్పుడు ఒకవిద్ర పెడలో నగకత్తిరించుకొని పరిగెత్తాడు. కొంతదూరం తరిమారు కాని దొంగ దొరకలేదు.

పాతస్టేషన్ ప్రాంతంలో ఒక చాకలి ఇంటికి తలుపు తాళం వేసియుండగా గోడపైనున్న కిటికీపాటిసందులోంచి ఇద్దరుపిల్లకాయలు దూరి 6,7 వందల రూపాయల నగలు అపహరించారట. ఇంతలో ఆ చాకలివచ్చి తలుపుతీసి చూడగా ఆయిద్దరు నగలతో దొరికారు. వారిని పోలీసుకు అప్పజెప్పారు. ఈ ఇద్దరు పిల్లకాయలే కొద్దిరోజుల క్రిందట శంకరాగ్రహారంలో పట్టపగలు జరిగిన చోరీ విషయంలో తామేనని ఒప్పుకున్నారట.

కొందరు పెద్దవాండ్లు ఈపిల్లలకు నాలుగేసి రూపాయలిచ్చేటట్టు, వీళ్లు తెచ్చిన సొత్తంతా ఆ పెద్దవాండ్లు లబ్ధాయించే యేర్పాటుతో ఈ పగటి చోరీలు జరుగుతుండినవట. ఆ పెద్దవాండ్లిద్దరు పరారు చిత్తగించారట. వారూ దక్షిణాదివారే. పోలీసుకు దొరకలేదు.

10 తేది రాత్రి దర్గామిట్టలో దొంగలను తరుముకున్నారు. దొరకలేదు. ఆ రాత్రే తేరాయపాలెం పొయ్యేవారిని అడ్డగించారట. యింతలో ఆదారిన బస్ వస్తుండగా పారిపోయినారట.

## టవున్ దొంగతనాలు

6 తేది రాత్రి ఢిల్లీవాలా మిఠాయి దుకాణం కొల్లగొట్టారు. ఆపగలు పులివేషాలవారికి యినాము ఇవ్వలేదని ఆ పులులు కన్నెర్రజేసినవని ఢిల్లీవాల అనుమానం. మరునాడు మధ్యాహ్నందాకా ఎర్రటోపి కనుపించలేదట. కపాదపాలెపు రుండగులు కొందరు చండాలకురాకడం యివ్వకపోయినా, స్వల్పంగా యిచ్చినా బెదిరించడం, దాన్తో దుకాణాలవారు బెదిరిపోవడంగూడా జరుగుతున్నది. 4 తేది వానె(?) బుక్ డిపోవద్ద యీ బెదిరింపు జమీన్‌రైతు ప్రతినిధిగూడా ప్రత్యక్షంగా చూచాము. అధికారులమెత్తదనం, రాజకీయ నాయకుల అవకాశతత్వం(?) యిందుకు కారణాలు కావంటారా?

♦ ♦ ♦

ఇదేమాదిరి చోరీలు టవునులో ప్రతినిత్యం విశేషంగా జరుగుతున్నవి. కొన్ని పోలీసు రిపోర్టు అవుతున్నవి. కొన్ని కావడంలేదు.

దక్షిణాదినుంచి వచ్చిన బిక్షకులతోగూడా వండలాది దుష్టవ్యాధి కలవారున్నా, దొంగలముఠాలున్నా తిరుగుతున్నవి. పోలీసు ప్రత్యేక సిబ్బందినైనావేసి ఈ చోరీలను అరికట్టుదురుగాక.

టవును చోరీలకు సంబంధించిన ఒక యీనాదిని నక్కవారిపాలెంలో పోలీసు పట్టుకొనిరాగా మావగ్లవారిపాలెంలో ఒక పెద్దరెడ్డి వాడిని విడిపించటానికి పెద్ద పెద్ద సిఫారసులు తెచ్చి విడుదలకు ప్రయత్నం చేస్తున్నాడట. ఓ పెద్ద రెడ్డీ! దొంగలకు మద్దత్తుపోయే నీ బ్రతుకు ఏమిటయ్యా! ఓ పెద్దమనుష్యుల్లారా దొంగల విషయంలోగూడా ఈ తెలివిమాలిన సిఫారసులేమిటయ్యా! ముందు ఆ సిఫారసుచేసే వాండ్లను అరెస్టుచేస్తే దొంగతనాలు కట్టుబడుతాయని మా అభిప్రాయం.

80 తేది ఉదయం 10, 11 గంటలకాలంలో నెల్లూరు కన్యకాలస్పత్రిదగ్గర నాలుగురోడ్లు కలియుచోట పోలీస్ కానిస్టేబిల్ నిలబడివుండగా అప్పక్కన ఒక పల్లెటూరివ్యక్తి తోటీ నుండి రూ 5 లు ఒక మద్రాసీదు అపహరించాడని, ఆమద్రాసీణ్ణి పట్టుకొని ఆ పోలీసుకు అప్పజెప్పగా ఆమద్రాసీణ్ణి ఒకచెంపదెబ్బవేసి వదిలివేశాడని, యిదేమియ్యాలని చుట్టుపక్కల వాళ్లడిగితే, ఆమద్రాసీదు ఒకపోలీసు కానిస్టేబుల్ కొడుకని, అందువల్ల వదిలిపెట్టానని చెప్పినాడట. చూచారా! పోలీసాయన పెద్దమనిషితనం!

---

## శివాలయంలో హత్య-చోరీ

[మొదటిపేజీ కొరవ]

శ్రీనివాస మునుస్వామి అనే అతన్ని 10 తేది పాణ్నేరిలో(?) అరెస్టుచేసి తీసుకొనివచ్చారు. పోయిన వెండిసామాగ్రి వెన్నలో పూడ్చిపెట్టబడి వుండినది. ఇందులో మొదటిముద్దాయి యింతకుముందు సూళ్లూరుపేట దేవాలయం దొంగతనం కేసులో ఒకముద్దాయిఅని, వీరిద్దరిలో ఒకరు 11 పర్యాయాలు, మరొకరు 5 పర్యాయాలు జైలుశిక్ష అనుభవించిన గజదొంగలట! ఈ దొంగలే యీ 5 తేది కంటకరంలో(?) 2 జేలు చోరీచేసి, నెల్లూరు వచ్చి పై ఆలయంలో వుత్సవాల సందర్భంలో విగ్రహాలకు జరిగిన అలంకారం చూచి కండ్లు కుట్టి, యీ పాపానికి తలపడ్డారట.

హత్యగావింపబడ్డ వెంచలయ్యకు భార్య, నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు గలరు. ఈ కావలావుద్యోగం అసలు అతని పెద్ద కుమారుని పేరుతోవున్నదని తెలుస్తున్నది.

ఈ కేసువిషయంలోమాత్రం ఒక్కరోజులో ఆచూకితీసి, ముద్దాయిలను, సొత్తునుగూడాపట్టుకొన్న పోలీసు చురుకుదనం, ప్రత్యేకంగా సర్కిల్ రామారావుగారికృషి గమనించదగివున్నవి. టవునులో ఇటీవల మితిమీరిన ఆకతాయిల దొంగతనాలపట్లగూడా ఇలా శ్రద్ధగా పనిచేసి, వాటినణచడం ముఖ్యము.

# నైజాం కాంగ్రెస్‌లో నూతన ప్రజాస్వామికం!

## ప్రకటన

కోవూరు తా॥ వరిణెమజరా పొన్నపూడి పెద్ద పాళెం గ్రామ కాపురస్థుడు కాటంగారి రామలింగం కుమారుడు నరసింహాంకు భార్య, 3 గురు కుమారులు ఏకకుటుంబముగా యుండి, ఇప్పటికి షుమారు నాలుగుమాసములనుండి ఎడమడిమగా బయటతిరుగుచున్నాడు. అతనిపేరుండు ఈక్రింద నమూదుచేయబడిన స్థిరఆస్తులను ఎవరూ ఆడు మానంగాగాని, విక్రియముగాగాని చేసుకొనకూడదు. ఇట్లు చేసుకొన్నయెడల చెల్లకేరవని తెలియపరచడమైనది.

భూములవివరం:- (1) వరిణెమజరా రామతీర్థం గ్రామంలో సర్వే నెం 478-ఎ లో పట్టా నెం 82 రు ఎ 1-21 ట్లలో ఎ 0-30 ట్లు

(2) సర్వే నెం 478-బి ఖలో పట్టా 302 నెంబరులో ఎ 1-91 ట్లు

—కుల్లం ఎ 2-21 ట్లు

ఇంటివివరము:- రెండు అంకణముల విస్తీర్ణముగల చుట్టు యిండ్లు నాలుగు - ఖాళీస్థలము షుమారు 20 అంకణములు.

యిట్లు,
కాటంగారి నరసింహం పెద్దకుమారుడు
**నరసింహం.**


అందాన్ని—ఆనందాన్ని
రెంటినీయివ్వగలదు



గుండాల వెంకటసుబ్బారెడ్డి & సన్సు
నగలవర్తకులు
చిన్నబజారు — నెల్లూరు


హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్‌లో రాజీ పొసగలేదు. హైదరాబాద్‌నవాబ్ గారి క్రొత్త ప్రజాస్వామికంలాగా ఎలెక్షన్ కమిటీలోని ఎనిమిదిమంది సభ్యులు ఎవరికివారు శేకర్ణముగా ఎనిమిది జాబితాలు రెండర్ని ఎలెక్షన్ కమిటీకి సమర్పించుకున్నారు! వాటిలోనుంచి రెండర్ని కమిటీ అభ్యర్థులను నిర్ణయించాలి!

\+ \+ \+

నైజాం ఎలెక్షన్ కమిటీ సభ్యుడు డాక్టర్ మేల్కోటే, వారి పతిమణిగారలు, తమ కాంగ్రెసు అభ్యర్థిత్వ దరఖాస్తులు ఉపసంహరించుకున్నారు.

\+ \+ \+

సోషలిస్టుపార్టీవారు, యెలెక్షన్లలో ప్రజాపార్టీ, ఫార్వర్డ్ బ్లాక్, ఆదివాసీ మహాసభ (అస్సాం) రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ (బెంగాల్) నిమ్నజాతుల సమాఖ్య (అంబేద్కర్ పార్టీ) లతో కలసి పని చేస్తారట.

\+ \+ \+

రెండు లక్షల బహిరంగసభలలో యెలక్షన్ వుపన్యాసాలు దంచేందుకు 20 వేలమంది వక్తలను తర్ఫీదుచేసిందట సోషలిస్టుపార్టీ. ఈ వక్తలందరికీ ప్రతివారం, "ఉపన్యాస పాంగాలు" పంపుతారట. వివిధ భాషలలో వసు లక్షల కరపత్రాలు పంచి పెడుతుందట సోషలిస్టుపార్టీ. తమ అసెంబ్లీ అభ్యర్థికి మూడు వేలు, పార్లమెంటు అభ్యర్థికి 9 వేలు మించి ఖర్చు కాదని, సెంట్రల్‌పార్టీకి 70 లక్షల రూపాయలు యెలెక్షన్ ఖర్చవుతుందని అశోక్ మెహతా (కార్యదర్శి) అంటాడు.

\+ \+ \+

కిద్వాయ్‌మీద డా. పి. ఆర్. కిల్లి పోటీ చేస్తాడని మిశ్రా అదుపు చేసిన పోటీకి సవాల్‌గా, "మీరు యిందాకా రావలసినం లేదు. మీ నియోజకవర్గంలోనే వస్తా. మీపై పోటీకి జబ్బల్‌పూర్ నుంచి పలువురు పిలుస్తున్నారు యీ పోటీకి మీకు కోపము రావలసినం. అన్నారు రఫీఅహమ్మద్ కిద్వాయ్!

ఏమైనా యిద్దరూ పెండి తిఖండులే. ఒకొక్కరు యెన్ని నియోజకవర్గాలలో నిలుస్తారో చూడాల.

\+ \+ \+

సోషలిస్టు అగ్రనాయకులలో యెవరూ ఒకరుమాత్రం పార్లమెంటరీ రంగంలో ప్రవేశించకుండా, బయట పార్టీ పక్కన నిలబడి పోతారట!

\+ \+ \+

తూర్పు పంజాబ్ కాంగ్రెసులోని భార్గవ, సాచార్ వర్గాలమధ్య యెలెక్షన్ సామరస్యం కుదిరింది. ఇరువర్గాల ప్రతినిధులు ఒకచోట కూర్చొని అభ్యర్థుల జాబితాను తయారుచేస్తారట. తేరాభిప్రాయం వచ్చినపుడు శేర్వేరు లిస్టులు పంపుతారట! తుది నిర్ణయం నెహ్రూ నియమిత త్రిసభ్య సంఘంవారుచేస్తారు.

\+ \+ \+

ఇలాంటి పద్ధతులపైనే పెప్సూ గ్రూపుల మధ్యగూడ రాజీకుదిరింది.

\+ \+ \+

ఎలక్షన్‌లో అభ్యర్థులుగా నిలబడేవారు, తమ యెన్నిక ప్రచారంకోసంగాను తమనియోజకవర్గంలోని పోస్టాఫీసు ఆవరణలలో ప్రదర్శించవచ్చునట. ఐతే అసెంబ్లీ ఏకసభ్య నియోజకవర్గమైతే రు 50 లు, ప్లూరల్ మెంబర్ నియోజకవర్గమైతే రు 100 లు. పార్లమెంటు నియోజకవర్గమైతే రు 250 రుసుము చెల్లించుకోవాలట.

\+ \+ \+

ఎలెక్షన్ కరపత్రాలు వగైరా బట్వాడాకు పోస్టల్ అధికారులు ప్రత్యేకఏర్పాట్లు చేస్తున్నారు. పోస్టులో తెలిపిన 7 రోజులలో గ్రామాలలోను, రెండురోజులలో బస్తీలలోను ఆడెస్సీలకు బట్వాడా అయ్యేట్లు చూస్తారట. అభ్యర్థులకు ప్రత్యేక టెలిఫోన్ సదుపాయాలు గూడ యేర్పాటు చేయబడతాయి.

\+ \+ \+

పశ్చిమ బెంగాల్‌లో రెండు స్థానాలకు తప్ప, మిగతా 236 స్థానాలకూ కాంగ్రెస్ అభ్యర్థులను నిల్పుతుంది. ఖాళీగా వదలిన వాటిలో ఒకటి అసెంబ్లీ స్పీకర్ బెయిన్ గారి సీటు, రెండోది కిషాన్ మజ్దూర్ ప్రజాపార్టీ నాయకులు సురేశ్ చంద్ర బెనర్జీ! కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత సర్కార్ తప్ప ఏ కబా మంత్రులెందరికీ కాంగ్రెస్ టిక్కెట్లు యివ్వాలి. ముఖ్యమంత్రి బి. సి. రాయ్ కి మాత్రం డబుల్ టికెట్ యిచ్చారు! కలకత్తా నుంచేగాక, మిద్నపూర్‌నుంచిగూడ అసెంబ్లీకి ఆయన పోటీ చేస్తాడట. ఎందుకైనా మంచి దేగా మరి?

\+ \+ \+

### ఎలక్షన్ కబుర్లు

★

మధ్య ప్రదేశ్ మాజీ హోం మంత్రి, నెహ్రూకైతే శ్రీ డి. పి. మిశ్రా గారు క్రొత్తగా "భారతీయలోక కాంగ్రెస్" అనే పార్టీ స్థాపించారు. వీరి యెలెక్షన్‌గుర్తు "ఎద్దులబండి". మధ్య ప్రదేశ్‌లోని 232 అసెంబ్లీ స్థానాలకు 29 పార్లమెంటుసీట్లకు వీరు పోటీ పెడతారట!

\+ \+ \+

కర్నాటక కాంగ్రెస్ సెలెక్షన్సు బయట పడ్డాయి. ఇద్దరు పార్లమెంటుసభ్యులకు, ఒక పార్లమెంటరీ సెక్రటరీకి టిక్కెట్లు నిరాకరించబడ్డాయి. డిప్యూటీమంత్రి దివాకర్, జోకిం ఆల్వా (ఫోరం పత్రిక సంపాదకులు) ఒక నియోజకవర్గంలో పోటీచేస్తారు.

\+ \+ \+

తమిళనాడులో కమ్యూనిస్టు పార్టీవారు ద్రావిడకళగంతో కలుస్తారట! పెరియార్ గారి ద్రావిడకళగంవారు తామే అభ్యర్థులను పెట్టకుండా, కమ్యూనిస్టులకే మద్దతుయిస్తారట.

ద్రావిడమున్నేత్ర కళగంవారుకూడా యీ పంథానే అవలంబిస్తారట.

\+ \+ \+

ఓటర్ల లిస్టులో పేరు లేనివారు, పోలింగు నాడుకూడ రు 50 లు రుసుం చెల్లించి ఓటర్లుగా చేరవచ్చు!

\+ \+ \+

మధ్యప్రదేశ్‌లో మస్గురు కాంగ్రెసు మంత్రులకు టిక్కెట్లు యివ్వలేదు!

నెహ్రూ ఇంటిగ్రిటీ కొలతకు చాలలేదు గాబోలు?

\+ \+ \+

బొంబాయి ముఖ్యమంత్రి బి. జి. ఖేర్ తో సహా మస్గురు మంత్రులు కాంగ్రెసుటిక్కెట్లు వద్దని నిరసించుకున్నారు. ఇక మన్లీ ఎలెక్షన్ జోలికి పోరట!

× + ÷

బీహారు ముఖ్యమంత్రి శ్రీకృష్ణసిన్హాగారు కూడ కాంగ్రెసు టిక్కెట్లు కోరటంలేదు!

—

## నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

O. P. No. 47 of 1951.

మరియంబీబీ (వురఫ్) ఖైరూబీబీసాహెబా —పిటీషనరు.

ఆయేషాబీబీసాహెబా వగైరా—రెస్పాండెంట్లు.

ప్రకటన: లేటు అబ్దుల్ కరీంసాహెబు తా॥ డిపాజిట్ల మొత్తము రు 2631-11-2 లను వసూలు చేసుకొనుటకు వారసు సర్టిఫికేటు యిప్పించవలసినదిగా కోరినందుకు 20-10-1951 తేదికి వాయిదా వేయబడియున్నది.

—జి. సంజీవరావు-ప్లీడరు.

## కావలి డి॥ ము॥ కోర్టులో

అసలు నెం 187/1951 రు

కోట సుబ్బరాయుడు ... —వాది.

జలదంకి వెంకటసుబ్బమ్మ (దగదర్తి మజరా) తడకలూరు తా॥ కోవూరు —ఆ 1 ప్రతివాదికి.

వాది బాకీనిమిత్తం దావా వేసియున్న పర్సనల్ నోటీసు సర్వీసుద్వారా నోటీసు జారీ చేయించమని వాది కోరియున్నాడు. గనుక 1-వ ప్రతివాదికి గల ఆక్షేపణలను 22-10-1951 తేదీన పగలు 10 గం॥కు తెలుపుకొనవలెను.

—వి. కె. సుబ్బయ్య-అడ్వకేటు.


శాస్త్రీయమైన
భృంగామలక తైలం
*
కల్పాశ్రమము
నెల్లూరు




## రేపల్లె డి॥ ము॥ కోర్టులో

O. S. No. 199 of 51

బొలిశెట్టి రామసత్యనారాయణమ్మ —వాది.

వడ్లమూడి శ్యామసుందరరావు, వడ్లమూడి రామకోటేశ్వరరావు కుమార్డు శ్యామసుందరరావు సా॥ చేటురు. —ప్రతివాదులు.

యీ నెంబరు వాదిపై యీ పరిహారముల నిమిత్తం దావావేసి ఎన్ని పర్యాయములు నోటీసులు జారీచేయించినను తీసుకొనక తప్పించుకొనుచున్నందున ప్రకటనద్వారా నోటీసు నిమిత్తం 22-10-51 కి వాయిదా వేసినారు గాన కోర్టువారియెదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

—గోగినేని రామనాథం,
వాదితరపు వకీలు.


శ్రీవాణీ బుక్ డిపో
నేషనల్ అండ్ బుక్ సెల్లర్సు
ట్రంకురోడ్డు — నెల్లూరు.
అన్నివిధముల స్టేషనరీసామానులు,
అన్నిరకాల పుస్తకములు దొరుకునోటు.




## గాంధీ జయంతి

### కావలి

బాపూజీ 82 వ జయంతి శ్రీ వాగశూరు వీర రాఘవయ్యగారు యింటిముంగు జరిపారు. భగవద్గీత, ఖురాన్, బైబిల్ పఠనంతో సభ ప్రారంభమైంది. శ్రీ సిద్ధాంతి వెంకటసుబ్బయ్యగారు బాపూ బోధనలను వివరించిరి.

—జయంతి లక్ష్మీనారాయణయ్య

### లేగుంటపాడు

గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యమున గాంధీ జయంతి వైభవంగా జరుపబడింది. త్రివర్ణపతాకాలతో అలంకరింపబడ్డ రథంపై బాపూ చిత్రపటాన్ని వుంచి గ్రామమంతా వురేగింపు గావించారు. ఉత్సవానంతరం జరిగినసభలో అరవ భూమిరామారాఘవరెడ్డి, శివారెడ్డిగారలు గాంధీజీ జీవితప్రాశస్త్యాన్ని గూర్చి వుపన్యసించిరి.

అంతాబాగుందిగాని, పుణ్యమూర్తి, బాపూ పవిత్రజన్మదినోత్సవ సందర్భంలో రాజకీయ తీర్మానాలు గావించడం వుచితంగాలేదు!

—ఓ. వి.

### మానేగుంటపాడు

నవయువక సంఘం జయంతిని వేడుకగా జరిపింది. ఉత్సవము, రామనామ సంకీర్తనం, జరిగింది. సంతోషం.

కాని గ్రామంలోని పెద్దవారిని ఆక్షేపించుటకు, యీ జయంతి సందర్భాన్ని ఒక రాజకీయ పక్ష ప్రచారానికి, స్వార్థానికి వినియోగించుకున్నట్టు వారు గావించిన అసందర్భపు నినాదాలు, విమర్శలు చెప్పుతున్నాయి. ఆ పవిత్రదినాన్ని కూడా అలా దుర్వినియోగ పరచవలసిందేనా?

—గ్రామస్థుడు.

(ఇంకా అనేక గ్రామాలలో గాంధీజయంతి జరిగింది. స్థలాభావంవల్ల అన్ని గ్రామాలు వివ్వలేకుండుట క్షమించవలెను. —సం. జ. రై.)

### బుచ్చినాటకం

ఆత్రేయగారి 'ఎన్. జి. ఓ' నాటకమును విద్యార్థులు ప్రదర్శించిరి. స్టేజీకి కొత్తవారైనా నాటకాన్ని రక్తికట్టించడం ప్రశంసింపదగిందే.

రైతులు, సామాన్యప్రజలు గాకుండా, ఏమి సంబంధంలేని ఎన్. జి. ఓ. ఈ విద్యార్థుల దృష్టికి అంతగా ఎందుకు గోచరమయ్యారో ఆశ్చర్యపడడం అనుచితంకాదుగదా!

### కావలికాలేజి యూనియన్

కాలేజి యూనియన్ సమావేశం నెల 25 తేది శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారి సభత్వంలో జరిగింది. గోపాలరావు ప్రార్థనానంతరం, అధ్యక్షులు ప్రిన్సిపాల్ రామానుజరావు నాయుడుగారు రామచంద్రారెడ్డిగారిని విద్యార్థులకు పరిచయం గావించిరి. రామచంద్రారెడ్డిగారు ముచ్చటిస్తూ, యూనియన్ స్థాపన ఆశ్యకతను వివరించి, విద్యార్థులకు కొన్ని సలహాలనొసంగుచు, పేదవిద్యార్థులకు సహాయము చేయదగునని వాగ్దానంగావించిరి. అధ్యక్షులు నాయుడుగారు రెడ్డిగారికి వందనములర్పించారు. విద్యార్థు

లకు సంపూర్ణంగా స్వేచ్ఛనొసంగవలెననియు, విద్యార్థుల తప్పులను 'విద్యార్థుల కోర్టులు'చేవిచారింపబడడం బాగుంటుందనే అభిప్రాయాన్ని వెలిబుచ్చిరి. కార్యదర్శి కృష్ణరావు వందన సమర్పణంతో సభ ముగిసింది.

—వసంతకుమార్.

### మల్లాం బస్

కండక్టరు పాక్షికంగా వ్యవహరిస్తున్నాడని ఒక మల్లాం ప్రయాణీకుడు పిర్యాదుచేస్తాడు. ఏ. ఏ. ఆర్. బస్ వాళ్లు అకేదిటో విచారించడం బాగుంటుంది.

### అక్కంపేట బత్తెం

ఇస్తున్న బత్తెం వాళ్ళొత్తుగానిల్వచేయడంలో పేదబిక్కి నల్లులు మాదిపట్లు మాడుతున్నారు. చెప్తే అతిశయంగా వుంటుందిగాని కఠిన పస్తులతో ప్రాణింపోక ని ల్చుకొని ధపడుతున్నవారెందరున్నారో స్వయంగావిచారిస్తే తెలుస్తుంది. అధికార్లు మా యీదీనస్థితినిజూచి కోఆపరేటివ్ షాపైటీలకన్నా ధాన్యం సరఫరాచేసి రోజు కొంపూరైనా గంజి లభించే ఏర్పాటు చేయుమని మిక్కిలి ప్రార్థిస్తున్నాము.

—సకలార్థ పరపతిసంఘం

### కాళహస్తి క్షామం

తాలూకా క్షామ తీవ్రతను తెలియజేసి, తగిన సహాయాన్నర్థించుటకు, తాలూకా రైతులు శ్రీ యన్. వి. నాయుడుగారి అధ్యక్షమున 29—9—51 తేదిన కలెక్టరు వద్దకు రాయబారను పోయిరి. ఏర్పేడులో రంగాగారి అధ్యక్షతన జరిగిన సమావేశ తీర్మానాలను కలెక్టరు గారికి సమర్పిస్తూ, తాలూకాలో ఎక్కువగా గంజి పంపక కేంద్రాలు స్థాపించాలని, కఱువు నివారణకుగా రోడ్డు తదితర పనులు కల్పించాలని, శిస్తు వసూళ్లే ఆపవలెనని తెలియ జేసిరి. కలెక్టరు గారు సావధానంగా విని, తగిన సహాయం తప్పక చేసెదనని వాగ్దానం గావించిరి.

—మా. వెంకటసుబ్బయ్య.

### వెలిగండ్ల సానుతాపం

వెలిగండ్ల ఫిర్కా రైతు కాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ గుంటక పెద్దయ్యగారు, క్షయ రోగపీడితులైవుండి, నెల 16తేది రామగోపాలపురంలో మరణించిరి. వీరి కుటుంబానికి మా సానుభూతి.

—ధూళిపాళ్ల కృష్ణమూర్తి

### ఆత్మేరు ప్రాజెక్టు

ఆత్మేరు పాడిలె కొండలోపుట్టి గంగపాలెం, అంకేపల్లి గ్రామాలగుండా ప్రవహించి, బంగాళాఖాతంలో కలుస్తున్నది. దీనికి గంగపాలెంవద్ద ఆనకట్ట నిర్మించినయెడల 200 ఎకరాలకు పైగా సాగుకాగలదు. ఈ చెరువు ఎస్టిమేట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పంపి ఆరు మాసాలుదాటింది. కాని ప్రభుత్వం దీనివిషయమూలో శ్రద్ధవహించినట్టులేదు. నూరు టన్నులకుపైగా అధికోత్పత్తికి దోహదకరం కాగల యీ స్కీమును వెంటనే చేయించవలసిందిగా కోరుచున్నాము.

—శివరాజు సుబ్బరామయ్య

### రాపూరు పోలీస్

రెండు మాసాలక్రితం జిల్లా కలెక్టరుగారు యిచ్చటకు విచ్చేసిన సందర్భంలో గ్రామస్తులు రేషన్ యిబ్బందులు చెప్పకోగా, ప్రభుత్వం దిగుబడినవరకు సప్లయిచేయలేదని, రైతులు తాలూకాలలోని యితరచోట్లనుండి, ఆత్మకూరు తాలూకానుండి తెచ్చుకొని కాలం గడపమని సలహాయిచ్చిరి. ఆయన మాటప్రకారం రైతులు తెచ్చుకొంగా పోలీసువారు యిబ్బందులు పెట్టింది ఇటీవల డి. యస్. ఓ. పర్మిట్‌పై తెచ్చుకుని, మరీదు చేటుకు రవాణా సౌకర్యం లేనందువల్ల, రాపూరులో ఒకరింటివద్ద పెట్టుకొని, తీసుకపోయేలోపుగా పోలీస్ పట్టుకొని కేసు పెట్టింది. కేసు త్రోసివేయబడిందనుకోండి, పోలీస్‌వారి చర్యలు యీవిధంగా అక్రమంగా వుంటున్నవి. ఇకమీదటైనా యిలాటి అన్యాయపు చర్యలకు దిగకుందురుగాక!

—గ్రామస్థుడు.

### ఆత్మకూరు ప్రదర్శనం

నెల 29 తేది స్కూలు విద్యార్థులు పలువిధములైన శరీర వ్యాయామ ప్రదర్శనములనుగావించిరి. శ్రీ ఏ. వెంకటయ్య బి. ఏ., బి. యల్ గారు అధ్యక్షతవహించిన పై ప్రదర్శన సభలో, మద్రాసు ప్రాంతీయ ఫిజికల్ ఎడ్యుకేషన్ అధికారి శ్రీ టి. సుబ్బరామయ్య బి. ఏ., బి. ఇడి. గారు శరీర వ్యాయామ క్రీడల ఆవశ్యకతనుగూర్చి వివరిస్తూ, వ్యాయామం మనస్సుకు విశ్రాంతి ని, వుల్లాసమును యిచ్చుటే గాక మేధాశక్తిని పెంపొందించునని వుద్ఘాటించిరి. అధ్యక్షులు ముచ్చటిస్తూ విద్యార్థులు విద్యావ్యాసంగమువంటేగాక, శరీర వ్యాయామమునందుగూడా వుత్సాహము కనుపరచవలెనని వురోద్భోధించిరి. హెడ్మాస్టరు రాధాకృష్ణయ్యగారి వందనసమర్పణంతో సభ సమాప్తమైంది.

—ఓ. వి.

### లింగమూము ప్రశ్నలు

రాపూరు జిల్లాబోర్డు మెంబరుగా శ్రీ గాదటూరు లింగారెడ్డిగారు పంపిన ప్రశ్నలు:-

(1) ఎలిమెంటరీ స్కూళ్లు ఇంటి కాదుగలు ఎక్కువచేయవలెను.

(2) తోటపల్లిగూడూరు, దండిగుంట, మైపాడు హాస్పిటల్, ఎలిమెంటరీ బిల్డింగులు ఎప్పుడు రాబడివవి? ఇప్పటివరకు ప్యాక్ కాని ఎడల కారణము.

జ్ఞాపకంవచ్చినప్పుడెల్లా లింగారెడ్డిగారు ప్రశ్నలు వర్షంకురిపించేటట్టుంది. ప్రీటపైపేమి చర్చ జరిగేది వ్రాయకుంటే యీ ప్రశ్నలవల్ల ప్రయోజనముండదు.

గనోక్స్వాల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మశీ రాజమండ్రి.

నమ్మకమయిన నగలవర్తకులు
గుండాల పేరారెడ్డి
చిన్నబజారు - నెల్లూరు.
మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. శలవి ఆర్డరుయిస్తే పెంటనేచేసి యివ్వబడును

యోగ రత్నాకరము
ఆయురారోగ్యములగోరువారందరు చదువదగినది
వత్రము - ద్వితీయసంపుటము రు 13/-
ఖర్చులు ప్రత్యేకము.
డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు
వండువారివీధి—నెల్లూరు.

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.,)
పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డాక్టర్ పిళ్ళా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్సు
11, దక్షిణమాడవీధి – మైలాపూరు – మదరాసు.
కుంభకోణము బ్రాంచి : 7, సారంగపాణికోవిల – సన్నిధివీధి.
తిరుచునాపల్లి బ్రాంచి : 15, పుంగనూరువిశ్వేశ్వరవీధి–తెప్పకుళం P.O
— అన్ని మందులషాపులలోను దొరకును —

కాకర్ల కామాక్షయ్యగారి పక్షవాతనివారణడిపో
మా "భువనేశ్వరిగుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, కుదురువాతం, చమ్మ, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగకుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధములనేకూ వాడుడు. వ్యాధి వివరము తెలుపుడు - యింతకుమించినది ప్రపంచములో లేదు—
8 రోజులకు ఔషధము రు 7-0-0 లు ప్యాకింగ్‌పోస్టేజి వేరు.
"ఆయుర్వేదకేసరి" - "వైద్యవిశారద" "కవిరాజ్" కాకర్ల వెంకటప్పయ్య.
పక్షవాతస్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేదప్రాక్టీషనరు - 222 కాకర్ల నెల్లూరు–వారివీధి

విటా * అశోక
స్త్రీల పాలిటి వరప్రసాదిని
శ్వేతరక్తప్రదరము—ఋతుకాలపు—ఋతుబద్ధము—నడుమునొప్పి—నిద్రలేకుండుట బలహీనము మొదలగు గర్భాశయ వ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును
వెల సీసా రు 2—8—0 లు
పి. ఆర్. గోపాల్‌బ్రదర్సు—ట్రంకురోడ్డు – నెల్లూరు.

# చిత్రజగత్

## జెమినీ విజయమంతా పబ్లిసిటీలోనే!

### మన చిత్రనిర్మాతలు పబ్లిసిటీలో వాసన్ టెక్నిక్ అలవరచుకోదగును

వాసన్ పత్రికా రచయిత. అంటే జర్నలిస్టు అన్న మాట. అరవదేశంలో ఇంటింటా వెలసే ఆనందవికటన్ పత్రికకు యీయన సంపాదకుడు. స్వయం ప్రతిభతో జర్నలిజంలో విజయం సాధించి, చిత్రరంగంలో ప్రవేశించి 'ప్రొడ్యూసరు'గానేగాక, దర్శకుడుగా కూడా ప్రసిద్ధిపొందాడు. జర్నలిజం వాసన వుండటంచే, పబ్లిసిటీ విలువ అతనికి తెలిసినట్లు మరే చిత్రనిర్మాతకు తెలియదంటే అతిశయోక్తి గాదు. జెమినీ పబ్లిసిటీ శాఖ అంత సమర్థనీయంగా మరొక సంస్థశాఖ పనిచేయదు. జెమినీలో తయారయ్యే ప్రతి చిత్రానికి వారి పబ్లిసిటీయే సగం విజయకారణమని అందరూ ఎరిగిందే. ప్రత్యేకంగా దాదాపు 20, 30 లక్షలఖర్చుతో 'చంద్రలేఖ' నిర్మించినప్పుడు, నిర్మాణ దృశ్యాలు, వివిధ అంశములక్రింద అయినఖర్చు ఒక్కొక్క విషయంలో తీసుకోనిరావలసిన శ్రమ - యివన్నీ పుస్తకరూపంలో అన్ని పత్రికలకు అందించి అల్ప! 'చంద్రలేఖ' అని అనిపించుకున్నాడు. ఆ చిత్రానికి ఆతనిచ్చిన ప్రకటనల (అడ్వర్‌టైజ్‌మెంట్లు) కంటే, పత్రికలిచ్చిన వార్తలే ఎక్కువ ఆకర్షణను కలుగజేశాయి. ఈ చాకచక్యం ఒక్క వాసన్‌లోనే కనపడుతుంది.

తెలుగులో ఏ సాంఘికచిత్రమూ సాధించని విజయాన్ని పొందిన సాధనావారి సంసారాన్ని, తమిళ హిందీ ప్రాంతాల హక్కులను కొని, వాసన్ వాటిని తమిళ హిందీ భాషల్లో ప్రత్యేకంగా తీశాడు. ఆ చిత్రాలు విడుదల కాబోతున్న సమయంలో వాసన్ ఉత్తరహిందూస్థానంలోని ముఖ్యమైన పత్రికా రచయితలను ఆహ్వానించి, వారికి ఘనమైన ఆతిథ్యమిచ్చి, జెమినీస్టూడియో అంతా చూపి, చిత్ర నిర్మాణంలో ఎదుర్కోవలసిన సాధకబాధకాలన్నీ టిని వారి బుర్రకెక్కించి, 'మా వారా! ఒక చిత్రం తీయడానికి ఎంత కష్టపడాలో - తీసినతర్వాత యిదిబాగలేదు అదిబాగలేదు అని మీరు ముల్కవచేస్తారు. అలా చేయడం భావ్యంగా వుంటుందో చూడండి!' అని మెల్లగా నివేదించాడు. స్వాతిథ్యాన్ని, వాసన్ ఆతిథి సత్కారాన్ని చవిజూసినోయిన పత్రికారచయితలు తమ తమ పత్రికల్లో పేజీకి తక్కువ లేకుండా వాసన్‌కు అంకితం చేశారు. 'సంసారం' చిత్రానికి రావలసిన పబ్లిసిటీ ఆ రా ఇప్పటికే వచ్చేసింది. ఇక వారు ప్రకటనలుగూడా ఇవ్వనక్కరలేనంత అవసరముండదు. కొంతదూరాన కష్టనష్టాలనుచూచి, విని, తెలుసుకొని పోయిన తర్వాత ఏ పత్రికారచయితమాత్రం బాధ్యతారహితంగా విమర్శించగలడు? ఈ విషయంలో వాసన్ దూరదృష్టిని మనం మెచ్చుకోవలసిందే. ఈ విషయంలోనేగాక పత్రికారచయితలకు గౌరవమైన స్థానమిచ్చి వారిని సత్కరించిన వాసన్‌ను అభినందించకుండా వుండలేముగదా.

తెలుగుచిత్రనిర్మాతలు వాసన్ నుండి యీ విషయంలో పాఠం నేర్చుకోవలసిందే. మన నిర్మాతలకు పత్రికారచయితలు దృష్టిలో లేనేలేరు. దీనికి కొందరు సినిమాపత్రికల రచయితలు కారణమని చెప్పినా, నిర్మాతల అనాదరదృష్టిని మాత్రం విస్మరించలేము. తెలుగు నిర్మాతలు గూడా వాసన్ పంథాను అనుసరించి, తమ చిత్రాలకు తెలుగు పత్రికలనుండి రావలసిన సహాయసానుభూతులను పొందడం అవసరమని నా అభిప్రాయం.

---

## శాంతి పేరుతో అశాంతిని రెచ్చగొట్టే "సర్వాధికారి"

### కుట్ర, తిరుగుబాటు హింసలను పురికొల్పే యీ చిత్రాన్ని సెన్సారు యెలా సర్టిఫైచేసిందో?

ఇదొక కల్పనాకథ. మణిపురం మంత్రి ఆ రాజును పదభ్రష్టున్ని చేసి, తానే సర్వాధికారి కావాలనే దురాలోచనతో కుట్రలు గడంగుతాడు. అప్పటికే పదిసంవత్సరాల యుద్ధానంతరం ఆకలి, దరిద్రములతో నిండిన మణిపూర్‌లో ప్రభుత్వం యీ ఆర్థిక సమస్యల పరిష్కారానికి గడంగక, సామ్రాజ్య తృష్ణతో తిరిగి రత్నపురిపై సేనలు నడపాలని ఆజ్ఞాపిస్తారు.

అసంఖ్యాక ప్రజానీకంతోపాటు సేనాపతిగూడ యుద్ధం వద్దనే శాంతికాముకుడు! ప్రజలు యుద్ధంవద్దని రాజుకు స్వయంగా విన్నవించుకోటానికి వెళ్ళగా వారిపై, సైనికుల గురిపెట్టి ప్రయోగించే దృశ్యం, మాటకొలుగున్న సైతం స్వాగత పత్రికవాలు, (సైన్యంనుండి పారిపోయివచ్చిన వానితల్లి, తన బిడ్డమాట తెలుపమని వచ్చిన (ప్రభుత్వభటులకు) యిచ్చిన సమాధానం... యివన్నీ కూడా కల్పితకథలోనే అనుకున్నా, నేటిసమాజంపై వాటిప్రతిఘాతం మాత్రం తిరస్కరించరానిదే. సమ్యావిధానాన్ని పదే చెప్పకుండా, యిటీవల కథనం, డైరెక్టరు ప్రతిభమాత్రం మెచ్చుకోదగ్గది.

శాంతి ఉద్యమం పేరుతో జరుగుతున్న సమ్యావాదుల హింసా దుష్ప్రచారాని యీ చిత్రం పెట్టని ప్రచారం చేసి పెడుతోన్నది. అంతే గాదు, సైన్యంలోనుంచి యుద్ధ వ్యతిరేకులంతా పారిపోయి బయటపడి, వ్యతిరేకదళాలు యేర్పరచుకొని, ప్రభుత్వాన్ని హింసాత్మకంగా కూలద్రోయాలని ఉద్బోధించే యిలాంటి చిత్రాన్ని మన సెన్సారు బోర్డువారు యెలా కోసివేయకుండా విడుదలగానిచ్చారో అదే ఆశ్చర్యకరం. నేటిరాజకీయ దృష్టితోచూస్తే, ఆసంభాషణలు, సన్నివేశాలు అన్నిగూడ సైన్యంలో పెంకెలు చంపి, హింసాత్మక తిరుగుబాటును ప్రోత్సహించేవిగానే కనిపిస్తాయి. కేవలం సెక్సు మొద్దులు నిషేధదృష్టియేగాక, సెన్సార్ కన్నుకు రాజకీయ దృష్టిగూడ వుంటటం అవసరం!

—కోలవార్.

---

### యలమంచిలి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 199 of 1951

కాదంబరి సత్యనారాయణ —వాది.

ముంగమూరు వెంకట విశ్వనాథరావు గా॥ పెద గుమ్మలూరు. —ప్రతివాది.

సాక్షియిరట అయిన కాదంబరి సత్యనారాయణగారు పైన యలమంచిలి డి॥ము॥ కోర్టులో పై పెంబరున, తేదీ 2-1-1942 తేదీన వ్రాయించి యిచ్చిన Acknowledgment ప్రకారం రు 550-0-0 ల ప్రోనోటు తాలూకు 3-8-42 తేదీన వ్రాయించి యిచ్చిన రు 325-0-0 ల ప్రోనోటు తా॥ మీ అనుకూలించని పై పెంబరు వాది గోగులపాటి రామమూర్తిగారికి యిచ్చిన రు 500/-లమ్మా దావలా పై 3 కాపతులు సామ్మగర్ద, పెంక్తం రు 1961-11-6 లక్కు దావాదాఖలు చేయగా అందుకు నివుగల ఆక్షేపణలు తెలియజేయు టకుగాను 24-10-51 తేదీ వాయిదా పడినందువల్ల ఆనాటికి నివుగల ఆక్షేపణలు తెలియజేసుకొనని యెడల నివుయిని Exparty decree చేయబడునని యిందువలన తెలియజేయడమైనది.

—గొర్లపాటి సూర్యారావుగారు, వాది తరఫు అడ్వొకేటు.

---

### కావలి డి॥ ము॥ కోర్టులో

స్మాలు నెం 63 / 1951 రు.

కొండకలపూడి వెంకారెడ్డి —వాది.

(2) బంగపాటి కొండయ్య —ప్రతివాదులు.

(2) బంగపాటి కొండమకొడుకు కొండయ్యకు అనువాదికి:- యీ పెంబర్ను వాది దావా కాకి నీవల్ల రావలసిన మొత్తము గాను నీ ఆగ్రిరాలమీద దావా తెచ్చినాడు. నీకుగల ఆక్షేపణలను నీవు 15-10-51 తేది పగలు 10 గం॥కు కోర్టులో తెలుపుకోవలసినది. లేనియెడల నీ పరోక్షములో దావా తీర్మానించబడును.

—యస్. వెంకటసుబ్బయ్య, వాది అడ్వొకేటు


### సిద్ధమకరధ్వజము
( ఔషధరాజము )

దీనిని సేవించినయెడల అగ్నిమాంద్యము, పరిణామశూల, క్షయ, అన్ని విధములైన దగ్గులు, కంఠవ్యాధులు, ప్రండవృద్ధి, బోదకాలు, నాడీక్షీణము (నాలికరుపు), గుండవ్యాధి, భగందరము, సమస్త వాత వ్యాధులు నశించును.

మందు ఉపయోగించినయెడల, వీర్యవృద్ధినిగలిగించుటలో అసమానమైనది. ముసలితనంకూడా వున్నా శ్రేష్ఠాశక్తిని కలిగించును. పలు వ్యాధులను నశింపజేయు దాని ఎ. భం. ఎక్కువ శక్తియుతమైనది. తక్కువ వివరములు ముందుకో తెలుపబడును.

వారంరోజులకు సరిపడు మందు రు 10 లు. వి. పి. ఖర్చులు ప్రత్యేకము.

రక్తప్రపోటు — పక్షవాతము మున్నగు వ్యాధులకు ధారా వెంబడైన కులకారు స్పెషలు చికిత్సలు చేయబడును.

—: వివరములకు :—

డా॥ జె. నారాయణయ్య, L. I. M

ఇండియన్ ఫార్మసూటికల్స్, (గవర్నమెంటు రిజిస్టర్డ్) నెం 155 రు. తిప్పరాజువారివీధి—నెల్లూరు.



స్థాపితము 1920

### కుష్ఠు - బొల్లి

మొదలగువాటి చికిత్సాస్థపుణులు

రెడ్డి & కో., (రిజిష్టర్డు)

H.O. గోపాలపుర-కొవ్వూరు (గోదావరిజిల్లా) (పర్యా సెలవు.)

బ్రాంచి:- కావలివారి — నెల్లూరు.



### పక్షవాతమునకు

PARALYSIS CURE (REGD)

మాయందు శాశ్వతంగా పనిచేస్తుంది. అక్కర నుండి మిమ్ముల విముక్తుల చేస్తుంది. నిగులుకలవు. పక్షవాతపు రోగులకు వరంగా రు 7/- లు.

బొమ్మా కేశవులు,

పక్షవాత (స్పెషలిస్టు) - సంతపేట—నెల్లూరు


---

### బందరు సబ్ కోర్టులో

O. S. 37 of 33 E. P. 16 of 49

కొండపల్లి గురుమూర్తిరెడ్డి—డ్రా॥ డి॥ హో॥ (10) ఖుర్షద్ బీగంసాహెబా (11) సెంవన్నా సాహేబ్ (13) కుమ్మలపల్లి శకుంతలమ్మ (27) అజామున్నిసా బేగంసాహెబా (28) మూరం రాఘవరావు [పై॥ అయినందున గా॥] తల్లి నాగమ్మ (30) యీ నీలకంఠేశ్వరరావు (31) యీ వీరమ్మ (33) వగైరాల్లాబీగ్ 10, 11, 13, 27, 28, 30, 31, 33 సాకిన - గుడివాడ

—జడ్జిమెంటు డెటర్లు,

యీ పెంబరులో పైన తెలియజేసిన 10, 11, 13, 27, 28, 30, 31, 33 జడ్జిమెంటు డెటర్లకు నోటీసులు సదరు నెం 25-10-1951 తేదీకి వాయిదా అయివున్నది. ఆక్షేపణ వున్నయెడల వాయిదారోజున పగలు 11 గం॥కు కోర్టువారి ఎదుట హాజరై తెలుపుకోనియెడల ఎక్సుపార్టి ఉత్తర్వులు పొందబడునవును.

—యం. శేషగిరిరావు-అడ్వొకేటు

Edited, Printed and Published by N. Sree Ramamurthy, at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari St., Nellore.